

# సహకార సమాచారం









మే & జూన్ - 2016

A.P. SAHAKARA SAMACHARAM



పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘ శత వసంతాల కార్యక్రమంలో పాల్గొన్న అతిధిలు

# Promoters of
# Andhra Pradesh State Coop. Union Ltd., Vijayawada

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| **Sri D. V. Suryanarayana**<br>President<br>Rayapurajupeta PACS<br>Vishakapatnam Dist. | **Sri M. Venkaiah Chowdhry**<br>President<br>Annapurna C.C.S.<br>Narsaraopeta, Guntur Dist. | **Sri M. Mallikarjuna Reddy**<br>President<br>Oorvakal PACS,<br>Kurnool Dist. | **Sri P. Muralikrishna Reddy**<br>President<br>Tirupati Coop. Bank,<br>Tirupati, Chittoor Dist. | **Sri G. Veera Raghavalu**<br>President<br>Ambajipet PACS,<br>East Godavari Dist. |
|  |  |  |  |  |
| **Sri P. V. Sesha Reddy**<br>President<br>Kadapa C.H.B.S.<br>YSR Kadapa Dist. | **Sri Sayana Narendra**<br>President<br>Pallevada PACS<br>Krishna Dist. | **Sri M.V.S. Kutumba Sastry**<br>President<br>Gogunta LSCS,<br>West Godavari Dist. | **Sri R. Madhusudan Rao**<br>President<br>Anantapur C.H.B.S.<br>Anantapuramu Dist. | **Sri T. Srihari Rao**<br>President<br>Sompeta In-land F.C.S,<br>Srikakulam Dist. |

# సహకార సమాచారం

సంపుటి : 01 | మే & జూన్ 2016 | సంచిక : 01

సంపాదకులు

**డా॥ వై. అలీ అక్బర్ బాషా,**

అదనపు రిజిస్ట్రార్ / మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లి.,

*Edited, Printed and Published by :*
**Dr. Y. Ali Akbar Basha,**
*M.A., M.Phil., Ph.D., HDCM., B.L*
*on behalf of A.P. State Coop. Union Ltd., Vijayawada*
*Beside Sundaraiah Vignana Kendram,*
*A.P. Housefed Building, 2nd Floor,*
*Baghlingampally, Hyderabad.*
*Phone : 040-27674148*


## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌కు నూతన రిజిస్ట్రేషన్ :

రాష్ట్ర విభజన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ రెండు యూనియన్లుగా విభజింపబడింది. గతంలో ఉన్న రిజిస్టర్ నెంబరు మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్‌కు చెందినందున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ నూతన రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ మరియు సహకార శాఖ వారి ఉత్తర్వు సంఖ్య 28, తేది 26-4-2016 ప్రకారము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రారు ప్రోసీడింగ్ ఆర్.సి.నెం. 5124/2015/ఎల్, తేది16-5-2016 ద్వారా రిజిస్టర్ నెం. *APSCU/07/2016* తో నూతనంగా రిజిస్టర్ చేయబడిందని గమనించ ప్రార్థన.

**గమనిక :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ప్రస్తుతం దిగువ తెలిపిన చిరునామా నుండి తాత్కాలికముగా తన కార్యకలాపములను కొనసాగిస్తున్నది.

*Beside Sundaraiah Vignana Kendram,*
*A.P. Housefed Building, 2nd Floor,*
*Baghlingampally, Hyderabad.*
*Phone : 040-27674148*

## ఈ సంచికలో.........


1. రైతులకు రాష్ట్ర ప్రభుత్వ వివిధ పథకములు 3
2. క్రిమి సంహారక మందుల వాడకంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు 5
3. అంతర్జాతీయ సహకార సమితి- అంతర్జాతీయ సహకార దినోత్సవం 7
4. పంటలు - మార్కెటింగ్ - అనుసరించవలసిన పద్ధతులు 8
5. పైర్లలో ఎరువుల వాడకంపై అవగాహన అవసరం 11
6. సేంద్రియ సేద్యం - భవిత భద్రం 12
7. నిరర్ధక ఆస్తులు - నివారణ ఉపాయాలు 14
8. నీరు - లభ్యత - వినియోగం (నీటి నిర్వహణ) 18
9. పంటలలో సూక్ష్మపోషకాల లోపాలు-చేపట్టవలసిన నివారణ చర్యలు 20
10. కళావైభవానికి సాక్షి - లేపాక్షి! 21
11. ప్రగతి పథంలో పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘం 23
12. యండగండి విశాల సహకార సంఘం లి., 24
13. ఆకు కూరలతో రైతుకు లాభం- వినియోగదారులకు ఆరోగ్యం 26


## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్

విజయవాడ

## సభ్య సంఘాలకు విజ్ఞప్తి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌లో ఇంతకు పూర్వమే సభ్యత్వం కలిగి ఉన్న సంఘాలు నూతన బైలాలను అనుసరించి మేనేజింగ్ డైరెక్టర్ అన్ని సంఘాలకు జారీచేసే నోటీసుల ప్రకారం నిర్ణయించ బడిన వాటా ధనమును 4 నెలలలోపు చెల్లించగలరని మనవి. చెల్లించడంలో విఫలమైన ఎడల ఆయా సంఘముల సభ్యత్వంకు అనర్హత కాగలదని గమనించగలరు. ఇందుకు సంబంధించి నిర్దేశింపబడిన వాటాధనాన్ని చెల్లించగలరు. ఇప్పటికే సభ్యులుగా కొనసాగుతున్న సంఘాలు పైషరతులను పూర్తిచేయడం ద్వారా తమ సభ్యత్వాన్ని కొనసాగించుకోవచ్చును. సభ్యత్వం లేని సహకార సంఘాలు నిర్ణీత పద్దతిలో దరఖాస్తును పూర్తిచేసి, వాటాధనము మరియు ప్రవేశ రుసుమును చెల్లించడం ద్వారా నూతనంగా సభ్యత్వాన్ని పొందవచ్చును. దీనికై జిల్లాలలోని సహకార అధికారులను సంప్రదించగలరని విజ్ఞప్తి.

సంపాదకీయం.....

# కృతజ్ఞతాంజలి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారోద్యమాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న వారికి సహకార విద్య, శిక్షణలను అందించాలనే మహదాశయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఏర్పాటుకు నూతన రిజిస్ట్రేషన్‌తో ఆశీర్వదించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర సహకార శాఖామాత్యులు గౌ॥ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గారికి, వారి ఆదేశాలతో యూనియన్ నూతన రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన సహకార శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ టి. విజయకుమార్, ఐ.ఏ.ఎస్. గారికి, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు యూనియన్‌ను రిజిస్ట్రేషన్ చేసిన రాష్ట్ర సహకార శాఖ ప్రత్యేక కమీషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ ఎమ్.వి.శేషగిరిబాబు ఐ.ఏ.ఎస్ గారికి, అడిషనల్ రిజిస్ట్రార్లు శ్రీ ఎవివి ప్రసాద్ గారికి, శ్రీ అర్జున రావు గారికి, జాయింట్ రిజిస్ట్రార్లు శ్రీమతి శ్రీలక్ష్మి మరియు శ్రీమతి రాధికా మాధవి గార్లకు, సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ రిజిస్ట్రేషన్ కొరకు చీఫ్ ప్రమోటర్స్‌గా వ్యవహరించిన శ్రీ దాడి వెంకట సూర్యనారాయణ మరియు గత పాలక మండలి సభ్యులకు ధన్యవాదములు.

ప్రభుత్వ అధినేతలు, పాలకమండలి సభ్యులు, సహకార శాఖ కమీషనరు గారు ఆశించిన విధంగా సహకారోద్యమం కొనసాగడానికి, తద్వారా సంఘాలు నిస్వార్థంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా పనిచేస్తూ సంఘాలు మరియు సభ్యులను అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ నిరంతరం విద్య, శిక్షణలను అందజేస్తుందని, అదేవిధంగా సభ్యులను చైతన్య పరచడానికి, బాధ్యతా యుతంగా వ్యవహరించేలా తీర్చిదిద్దడానికి శాయశక్తులా ప్రయత్నిస్తామని తెలియజేస్తున్నాం.

ఏడాది కాలంలో లక్ష మంది సభ్యులకు సహకార విద్యను అందించాలని, అదే విధంగా రాష్ట్రంలోని సహకార సంఘాల సిబ్బందికి, సహకార అధికారులకు, పాలకవర్గ సభ్యులకు సహకార సంఘాల చట్టంతోపాటు సంఘ నిర్వహణలో అవసరమైన వివిధ అంశాలపై శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాము. సరళమైన భాషలో విషయాలను పాఠ్యాంశాలను తయారు చేస్తున్నాం. శిక్షణా కార్యక్రమాలలో అత్యధికులు పాల్గొనేలా ఆయాజిల్లాల్లోని సహకార అధికారులు తమ సహాయ సహకారాలను అందించాలని విజ్ఞప్తి.

**కష్టాలను, సమస్యలను అధిగమించడానికి వాటినే సవాళ్ళుగా - అవకాశాలుగా మార్చుకొని, తమకు అనుకూలంగా మలచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని** మన గౌ॥ముఖ్యమంత్రిగారి సూచనలను స్ఫూర్తిగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ముందుకెళుతుందని

**డా॥ అలీ అక్బర్ బాషా**

సంపాదకులు

**ఆం.ప్ర. రాష్ట్ర సహకార యూనియన్ ప్రథమ మేనేజింగ్ డైరెక్టర్‌గా డా॥వై. అలీ అక్బర్ బాషా**

నవ్యాంధ్రలో నూతనంగా నమోదైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ మొట్టమొదటి మేనేజింగ్ డైరెక్టర్‌గా డా॥ యలిచలమల అలీ అక్బర్ బాషా గారు 29-6-2016న పదవీ బాధ్యతలు చేపట్టారు

# రైతులకు రాష్ట్ర ప్రభుత్వ వివిధ పథకములు



- యం. రామమోహన్
లెక్చరర్, ఆర్‌సిటిసి, రాజమహేంద్రవరం

నూతనంగా నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయబడిన తరువాత రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర రైతాంగం అభివృద్ధి కొరకు అనేక పథకాల ద్వారా రైతులను ఆదుకొనుచున్నది. రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న వివిధ రైతు అభివృద్ధి పథకాలను గురించి తెలుసుకుందాం.

**రైతు రుణ ఉపశమన పథకము:**

రైతుల సంక్షేమం, సాధికారత అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ ఉపశమన పథకమును రూపొందించినది.

- 2014 జూన్ 8న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజున ఆయన తన తొలి సంతకమును రైతు రుణ ఉపశమనం బిల్లుపై చేసారు.
- ఈ పథకాన్ని అమలు చేయడానికి రైతు సాధికారత సంస్థ నెలకొల్పబడింది.
- ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబానికి రూ. 1.50 లక్షల వరకు రుణ ఉపశమనం కలిగించాలని నిర్ణయించారు.
- 2014 డిసెంబరు 11న తొలి విడత రుణ ఉపశమనం క్రింద ముఖ్యమంత్రి రూ. 7,565 కోట్లు విడుదల చేశారు.
- రూ. 50 వేల లోపు వరకూ తొలివిడత రైతు ఉపశమనం కలిగించారు. మిగిలిన 5 విడతలలో వడ్డీతో సహ రుణ ఉపశమనం కలిగించడానికి బ్యాంకులతో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నది.
- ఫలితంగా రాష్ట్రంలో ప్రస్తుతం 54.98 లక్షల రైతులు ఈ పథకము ద్వారా లబ్ధిపొందుచున్నారు.
- లబ్ధి పొందే రైతులలో అత్యధికంగా 46.82 లక్షల మంది సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ రైతులు 4.80 లక్షల మంది ఉన్నారు.
- ఈ పథకం ద్వారా మొదటి విడతలోనే బ్యాంకులకు జమచేసిన మొత్తం రూ. 7565 కోట్లు కాగా, ఒకేసారి రూ. 50 వేల కంటే తక్కువ ఋణ ఉపశమనం క్రింద చెల్లించిన మొత్తం రూ. 4509 కోట్లు.
- రూ. 1.50 లక్షలలోపు రుణ ఉపశమనం పొందిన రైతుకుటుంబాలు 4.20 లక్షలు కాగా, ఒక్క విడతలోనే లబ్ధిపొందిన రైతు కుటుంబాలు 22.41 లక్షలు.
- ఈ పథకములో భాగంగా జనవరి 2016లో ఉద్యాన వన పంటలను కూడా పరిగణలోనికి తీసుకొని ఎకరానికి రూ. 10 వేల చొప్పున రూ. 50 వేల వరకూ సంబంధిత రైతులకు రుణ ఉపశమనం కల్పించారు.
- ఉద్యానవన రైతుల ఖాతాలు 2.23 లక్షలు ఉండగా, ఈ పథకము ద్వారా లబ్ధిపొందిన రైతుకుటుంబాలు 1.60 లక్షలు ఉన్నాయి.
- 2016 మేలో కడప జిల్లాలో జరిగిన కార్యక్రమము సందర్భంగా రాష్ట్రంలో ఉద్యానవన పథకం క్రింద ప్రభుత్వము సంబంధిత రైతులకు రూ. 384.47 కోట్లు పంపిణీ చేసింది.
- ప్రభుత్వము రుణ ఉపశమనం కలిగించనున్న మొత్తం రూ. 19,669 కోట్లు కాగా మొత్తం (వ్యవసాయ, ఉద్యానవన రైతులు కలిపి) రుణ ఉపశమనం పథకం ఖర్చు (వడ్డీతో సహా) రూ. 24,000 కోట్లు.
- ఈ కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఉపశమనం క్రింద 36.39 లక్షల ఖాతాలకు 10% వడ్డీతో రూ. 3,500 కోట్లు విడుదల చేశారు.

**రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంపు:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు చెల్లించే ఎక్స్‌గ్రేషియాను రూ. 1 లక్ష నుండి రూ. 3.50 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకొన్నది.

- అంతేకాకుండా ఋణ బకాయిల పరిష్కారం పరిమితిని రూ. 50 వేల నుండి రూ. 1.50 లక్షలకు

పెంచింది.

- ఈ పెంపుతో పాటు రైతు కుటుంబాలలోని పిల్లలకు సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలలో ప్రవేశం కల్పిస్తుంది. ఇందిరా ఆవాస యోజన పథకం క్రింద గృహాన్ని సమకూరుస్తుంది.
- ఇతర పథకాల క్రింద ప్రయోజనం చేకూర్చడంతో పాటు నెలవారీ పింఛన్ చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

**రైతు బంధు పథకము:**

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన రైతుబంధు పథకము అమలుకు సంబంధించిన నిబంధనలను సవరించింది.

- ఈ మేరకు వ్యవసాయ, సహకార (మార్కెటింగ్) శాఖ 2014 సెప్టెంబర్ 19న ఉత్తర్వులు జారీ చేసింది.
- మార్కెటింగ్ యార్డ్‌లోని గిడ్డంగులలో నిల్వ ఉంచిన వ్యవసాయ ఉత్పత్తులపై రైతులకు ఋణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేస్తోంది.
- సవరించిన నిబంధనల ప్రకారం రైతులకు ఈ పథకం క్రింద మంజూరు చేయు ఋణ మొత్తాన్ని లక్ష రూపాయలనుండి 2 లక్షలకు పెంచారు.
- రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌లో తక్కువ ధరలకు విక్రయించకుండా ఆదుకొనేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.
- అత్యవసర సమయాల్లో రైతులు తమ ఉత్పత్తులను వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద తనఖా పెట్టి ఋణం తీసుకోవచ్చు. 90 రోజులలోపు ఋణం తిరిగి చెల్లిస్తే వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు.
- ప్రస్తుతం 180 రోజులలోపు వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. 180 నుండి 270 రోజుల మధ్య వార్షిక వడ్డీ చెల్లించాలి.
- 2015-16లో ప్రభుత్వం రూ. 195 కోట్లు కేటాయించగా 1842 మంది రైతులు లబ్ధిపొందారు.

**రైతుశ్రీ పథకము:**

రైతులపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుశ్రీ (వడ్డీలేని రుణము, పావలా వడ్డీ) పథకాన్ని అమలుపరుస్తోంది.

- లక్ష రూపాయల వరకు ఋణం తీసుకొన్న రైతులకు వడ్డీలేకుండా, లక్ష రూపాయల నుండి 3 లక్షల వరకు ఋణం తీసుకొన్న రైతులకు పావలా వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వం ఋణాలు అందిస్తోంది.
- ఈ పథకం ద్వారా ఋణాల కాలపరిమితి 1 సంవత్సరం. సకాలంలో ఋణాలు చెల్లించే వారందరూ ఈ పథకానికి అర్హులే.
- 2015-16లో పావలా వడ్డీ ఋణాల క్రింద రూ. 10 కోట్లకుగాను రూ. 9.50 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.

**కౌలుదారులకు రుణాలు:**

దేశంలోనే మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కౌలుదారులకు రుణాలు అందించేందుకు అర్హత కార్డులను జారీచేసింది.

- దీనికొరకు ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్సు యాక్ట్ నెం. 18-2011 అనే చట్టాన్ని తీసుకువచ్చింది.
- దీనిలో అర్హత కార్డు గల కౌలుదారులకు పంట దెబ్బతింటే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుంది.
- 2014-15లో రెవెన్యూ శాఖవారు 3,39,214 మంది కౌలుదారులకు లోన్ ఎలిజిబిలిటీ కార్డులను జారీ చేసారు.
- 2015-16లో 4,55,914 కార్డులను జారీ చేసారు.
- 2015-16లో రూ. 41.88 కోట్ల 70,013 మంది కౌలుదారులకు పంట ఋణాలుగా అందించారు.
- 2015 సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో పాత ఎల్ఇసి కార్డుల రెన్యువల్, క్రొత్తకార్డుల జారీ మరియు మొత్తం కార్డులలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది.
- రాష్ట్రంలో బ్యాంకుల నుంచి ఋణం పొందిన కౌలుదారులలోనూ, ఋణంపొందిన మొత్తంలోనూ తూర్పుగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది.

పైన చెప్పబడిన రాష్ట్ర ప్రభుత్వము యొక్క వివిధ పథకములను గురించి సహకార సంఘ సభ్యులైన రైతులకు అవగాహన కల్పించి వారు కూడా ఆయా పథకముల ద్వారా చేకూరు లబ్ధిని పొందునట్లు చేయు బాధ్యత అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల పైన ఉన్నది.

# క్రిమి సంహారక మందుల వాడకంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు



గండేపల్లి శ్రీనివాసరావు, లెక్చరర్
రామదాసు సహకార శిక్షణా కేంద్రం

సహకార సంఘములు పరపతి మరియు పరపతేతర వ్యాపారముల ద్వారా సంఘ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. పరపతేతర వ్యాపారములో ముఖ్యముగా క్రిమి సంహారక మందుల వాడకము అధికం. కనుక రైతులందరూ క్రిమి సంహారక మందులను వాడినప్పుడు జాగ్రత్తగా ఉండవలెను. ముఖ్యముగా వాణిజ్య, ఉద్యాన పంటలైన మిరప, పత్తి, పొగాకు, బెండ, కాలిఫ్లవర్, క్యాబేజి, ద్రాక్షతోటల్లో క్రిమి సంహారక మందుల వాడకం ఎక్కువగా ఉంటుంది. మందులు కలపడం, ట్యాంకు నింపటం, పిచికారి చేయడం, శుభ్రం చేయడం వంటి పనులు చేసేటప్పుడు రక్షక దుస్తులు, కవచాలు ధరించడం వల్ల క్రిమి సంహారక మందుల అవశేషాల ప్రభావం తక్కువగా ఉంటుంది.

**ఆరోగ్యంపై ప్రభావం**

వివిధ ఆహారోత్పత్తుల్లో క్రిమి సంహారక మందుల అవశేషాలు మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. జంతువుల్లో, మనుషుల్లో ఇది ప్రత్యుత్పత్తి, పెరుగుదల అంశాలపై ప్రభావం చూపిస్తుందని తేలింది. క్రిమి సంహారక మందుల ప్రభావానికి గురైన వారిలో హైపర్ యాక్టివిటీ, శరీర భాగాల మధ్యసమన్వయం లేకపోవటం, ఊపిరి తీసుకోవడం కష్టమవడం, వికారం, వాంతులు, విరేచనాలు, స్పృహలేకపోవడం లాంటివి చోటు చేసుకుంటాయి.

**పంటల సాగులో సస్యరక్షణ ప్రాధాన్యం:**

మిత్రపురుగులు, బదనికలకు హాని జరుగకుండా నష్ట పరిచే పురుగుల ఉనికిని కనిపెట్టి అవి స్థాయికి మించి ఉంటేనే పురుగుల మందు వాడాలి. తెగుళ్ళ మందులు పురుగుల నివారణకు పనికిరావు. మందుల పిచికారికి వాడే స్ప్రేయర్లు, వాడాల్సిన మందు పరిమాణం కొన్ని సమయాల్లో పురుగు, తెగుళ్ళ మందులు కలిపి పిచికారి చేయాల్సి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మందుల్ని కలిపిన వెంటనే పిచికారి చేయాలి. నిల్వ ఉంచితే దాని ప్రభావం తగ్గుతుంది.

**కొనేముందు పాటించాల్సిన నియమాలు:**

- లైసెన్సు ఉండి రిజిస్టర్ చేసిన డీలరు దగ్గర కొనాలి.
- మోతాదులకు తగినట్లుగా కొనాలి.
- ఆమోదం పొంది, లేబుల్ ఉన్నవే కొనాలి.
- కొనే ముందు రిజిస్టర్ నెంబర్, బ్యాచ్ నెంబర్, తయారీ తేది తుది గడువు గమనించాలి.
- సిసలైన ప్యాకింగ్‌తోనే కీటక నాశిని మందులను కొనాలి.

**నిల్వ ఉంచేటప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలు:**

- పిల్లలకు అందుబాటులో లేకుండా నిల్వ ఉంచాలి.
- నిల్వ ఉంచే ప్రదేశానికి అపాయం అనే హెచ్చరిక గుర్తులు ఉండాలి.
- గృహానికి దూరంగా ఉంచాలి.
- ఖాళీ మందు డబ్బాలను నీరు లేదా ఆహారాన్ని నిల్వ ఉంచడానికి ఉపయోగించరాదు.

**పిచికారి ద్రావణం తయారీలో:**

- రక్షక దుస్తులు ధరించాలి.
- శుభ్రమైన నీటిని వినియోగించాలి.
- ముక్కు, కళ్ళు, చేతులకు కవచాలతో రక్షణ కల్పించాలి.
- స్ప్రేయర్ నాజిల్ శుభ్రపరచడానికి నీటితో గాలిని ఊదరాదు.
- నీటితో కలిపేటప్పుడు కర్రను ఉపయోగించాలి.
- పిల్లల చేత పిచికారి చేయించరాదు.
- వాడిన డబ్బాలను మట్టిలో పూడ్చి పెట్టాలి.
- చిల్లుపడి పాడైన స్ప్రేయర్/డస్టర్‌ను వాడరాదు.

**వినియోగించేటప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలు:**

- ఆహార పదార్థాలతో పాటు క్రిమి సంహారక మందులను రవాణా చేయరాదు.
- గంజి పెట్టిన దుస్తులు ధరించాలి. దీనివల్ల శరీరంపై పడేక్రిమి సంహారక మందుల అవశేషాల నుంచి రక్షణ కలుగుతుంది.
- మందు డబ్బాపై ఉన్న వివరాలను జాగ్రత్తగా చదివి

అర్థం చేసుకోవావాలి.

- సిఫార్సు చేసిన మోతాదులో మందు పరిమాణాన్ని సరిగా కొలిచి తీసుకోవాలి.
- రక్షణ కల్పించే దుస్తులు, పాదరక్షలు ధరించాలి.
- గాలి వీచే దిశలో పిచికారి చేయాలి.
- పురుగు మందులు చల్లుతూ పొగత్రాడగం, తినడం చేయరాదు.
- ప్రమాదవశాత్తు విషప్రభావం కలిగితే ప్రాథమిక చికిత్స చేసి డాక్టర్‌ను సంప్రదించాలి.
- తినేముందు, తాగేముందు చేతులు కడుక్కోవాలి.
- మందు చల్లడం పూర్తయిన తర్వాత స్నానం చేయాలి.
- రక్షక దుస్తులను ఉప్పు, గోరు వెచ్చని నీటిలో నానబట్టి, సబ్బుతో ఉతికి ఎండలో ఆరవేయాలి.

లో వాల్యూం స్ప్రేయర్లు అంటే పవర్ స్ప్రేయర్లు, హైవాల్యూమ్ స్ప్రేయర్లంటే మామూలు కంప్రెషర్ స్ప్రేయరు. ఈ రెండింటిలో ఏవి వాడినా ఎకరానికి వాడాల్సిన మందు పరిమాణంలో తేడా ఉండరాదు. అయితే పవర్ స్ప్రేయర్లు వాడినప్పుడు నీటి పరిమాణం మూడో వంతు తగ్గించాలి. అంటే మామూలు స్ప్రేయర్ల కంటే పవర్ స్ప్రేయర్లు వాడినప్పుడు మూడురెట్లు అధికంగా మందు కలపాలి.

కంప్రెషర్ స్ప్రేయర్లతే పిచికారి చేసినప్పుడు స్ప్రే ద్రావణం చిన్న చిన్న తుంపర్లగా పడుతుంది. అదే పవర్ స్ప్రేయరుతో పిచికారి చేస్తే పొగలాగా వ్యాపించి పైరు అన్ని భాగాలకు చేరుకుంటుంది. మామూలు స్ప్రేయర్లు, చేతి పంపులు ఉపయోగిస్తే ప్రయోజనం తక్కువ. వీటితో పిచికారి చేస్తే మందు ద్రావణం, పెద్ద పెద్ద చినుకులుగా పడి మొక్క అన్ని భాగాలకు సమంగా చేరక పురుగులు, తెగుళ్ళ నివారణ సరిగా జరగదు.

వృక్ష సంబంధిత పదార్దాలు ముఖ్యంగా వేపగింజల ద్రావణం చల్లడం వల్ల పైరు పైన పురుగులు గుడ్లు పెట్టడం తగ్గుతుంది. చిన్న పురుగుల్లో పెరుగుదల లోపిస్తుంది.

పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు టేపాల్, సబ్బుపొడి ఇతర జిగురు పదార్దాలు కలపడం వల్ల మందు ద్రావణం పైరు ఆకులకు పట్టుకొని ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది. పురుగుమందుల్లో వంట నూనెలు కలిపి చల్లినప్పుడు మందుల ప్రభావం అధికంగా ఉంటుంది. పై జాగ్రత్తలు తీసుకొని క్రిమి సంహారక మందులు వాడవలెను.

## నిర్మాణ శ్రామికుడు

మట్టి పునాదులను
లోతుగా తవ్వుతున్నప్పుడు
చెమటను ధారపోసే
రోజు కూలీ అవుతాడు !

బండరాళ్ళను కండరాలతో మోస్తూ
ఒకదానిపై మరొకటి
పునాదుల్లో వేస్తున్నప్పుడు
నిర్మాణ తంత్రం తెలిసే
ప్రావీణ్య యోధుడతడు !

ఇటుకపై ఇటుక పేర్చి
రక్షణ సౌధంగా నిలబెట్టినప్పడు
నైపుణ్యం నిండిన శిల్పి !

ఇసుకతో సిమెంట్‌ని కలిపి
ధృఢబంధంగా మార్చినప్పడు
సృష్టి నిర్మాణం చేసే విరించి !

ప్రాణాలను గాలిలో వేలాడించి
పైకప్పును అల్లుతున్నప్పడు
గృహస్థులకు నీడనిచ్చే
రక్షణ ఛత్రం అతడే !

అందమైన భవనాలను
అవలీలగా మలిచి
యజమానుల కలలను సాకారం చేసే
యజ్ఞ పురుషుడూ అతడే !

దుష్ట కాంట్రాక్టర్ల కబంధ హస్తాల్లో
అసహాయుడుగా చిక్కుకునే కీలుబొమ్మ
తన బతుకు పోరాటాన్ని
చిల్లుల ఇంటిలో కొనసాగించే ఇసుక బొమ్మ

ఎండమావి బతుకును
ఎండా వానలకు అభిషేకించే
నిరుపేద కష్టజీవి !

కండరాల శక్తిని
కష్టాలకు, కన్నీళ్ళకు కరిగించే
నిరంతర శ్రమజీవి !

భవన నిర్మాణ శ్రామికుడంటే
జీవన పోరాట సైనికుడు !

పి. లక్ష్మణ్ రావు
అసిస్టెంట్ రిజిస్ట్రార్

# అంతర్జాతీయ సహకార సమితి- అంతర్జాతీయ సహకార దినోత్సవం

## "శక్తివంతమైన సహకార సంఘాల ద్వారా సుస్థిర భవిష్యత్తుకు కృషి"

కె. రామమూర్తి రెడ్డి
ప్రిన్సిపాల్, కో-ఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్, కడప

కడప పట్టణము నందలి 'సహకార శిక్షణా కేంద్రము' నందు తేది 02-07-2016 న ఉదయము 10-00 గం॥లకు 94వ అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుక జరుపబడినది. మొదటగా ఎ.పి. స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ డైరెక్టర్ మరియు కడప సహకార గృహనిర్మాణ సంస్థ అధ్యక్షులు శ్రీ పి.విశేషారెడ్డి గారు సహకార పతాక ఆవిష్కరణ గావించిరి. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ సహకార రంగము మనదేశంలో మొదటగా కేవలం వ్యవసాయ ఋణాల పంపిణీకి మాత్రమే పరిమితమైనా తదుపరి "ఇంతతై వటుడింతై" అన్నట్లు సహకారరంగం దిన దినాభివృద్ధి చెంది అన్ని రంగాలకు సేవలు అందించే స్థాయికి చేరుకుందని తెలియజేశారు. ప్రతి సహకార శాఖ సిబ్బంది ఒక సహకార సంఘమును దత్తత తీసుకొని అభివృద్ధి పరచవలెనని సూచించారు.

కడప సహకార శిక్షణా కేంద్రము మాజీ ప్రిన్సిపాల్ మరియు డివిజినల్ సహకార శాఖాధికారి, రాజంపేట శ్రీ బి.గురప్పగారు మాట్లాడుతూ సహకార వ్యవస్థను మొదటగా మన దేశంలో వ్యవసాయ పరపతి రంగంలో ప్రారంభించినదని తెలియ జేసినారు.



ఈ సందర్భముగా సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ కె. రామమూర్తి రెడ్డిగారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచదేశాల మధ్య, దేశంలో రాష్ట్రాల మధ్య, రాష్ట్రస్థాయిలో సహకార సంఘాల మధ్య, సహకార సంఘాలలో సభ్యుల మధ్య సహకారము పెంపొందిననాడు ప్రపంచం ఆర్థిక అసమానతలులేని విశ్వధామంగా విలసిల్లుతుందని తెలియజేసినారు. సహకార సంఘాలలోని సభ్యులు అందరూ ప్రాథమిక సహకార సూత్రాలు అయిన (ఎ) స్వేచ్ఛాపూర్వక మరియు ఐచ్ఛిక సభ్యత్వము (బి) సభ్యులచే ప్రజాస్వామ్య నియంత్రణ (సి) సభ్యుల ఆర్థిక భాగస్వామ్యము, (డి) స్వతంత్రప్రతిపత్తి, స్వేచ్ఛ 2) విద్య శిక్షణ, సమాచారము, (ఎఫ్) సహకార సంఘాల మధ్య సహకారము (జె)సమాజశ్రేయస్సు అను అంశములపై సమగ్రమైన అవగాహన పెంపొందించుకొని సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తూ తద్వారా తమ సుస్థిరభవిష్యత్తుకు కృషి సల్పవలసినదిగా సూచించిరి.

ఈ కార్యక్రమములో కడపసహకార శిక్షణ కేంద్రము డిప్యూటీ రిజిస్ట్రార్లు/ ఉపన్యాసకులు శ్రీ. పి.యధుభూషణ్ రెడ్డి; ఆర్. అంజిరెడ్డి, కడప డివిజినల్ సహకార అధికారి శ్రీసి.గురు ప్రకాష్, హ్యాండ్‌లూమ్స్ & టెక్స్‌టైల్స్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ సి.రమేష్, సహకార విద్యాధికారులు శ్రీ ఆర్. చంద్రముని; పి. సుబ్రహ్మణ్యం మరియు జిల్లా సహకార అధికారి కార్యాలయము సిబ్బంది, జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యాలయపు సిబ్బంది, డి.యల్. సి ఓ కడప, రాజంపేట, ప్రొద్దుటూరు కార్యాలయుముల సిబ్బంది పాల్గొన్నారు. ఆర్. చంద్రమునిగారి వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

తదనంతరము మున్సిపల్ ఇండోర్ స్టేడియం ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీ కె.రామమూర్తి రెడ్డిగారి ఆధ్వర్యములో మొక్కలునాటు కార్యక్రమము జరిగినది.

# పంటలు – మార్కెటింగ్ – అనుసరించవలసిన పద్ధతులు



ఆర్. శ్రీనివాసరావు, లెక్చరర్,
రామదాసు సహకార శిక్షణ కేంద్రం

భారతదేశంలో వ్యవసాయరంగం తీవ్రమైన సంక్షోభములో నున్న రైతును ఒడ్డుకు చేర్చే మార్గాలను అన్వేషించి సత్వర చర్యలు తీసుకొనకపోతే దేశం కూడా ఆర్థికంగా ముందుకు వెళ్ళలేదు. ఈ సంవత్సరం వర్షపాతము వలన సాగు కాస్త ఆశాజనకంగా ఉండవచ్చును. రైతుల సరాసరి ఆదాయాలు రెట్టింపు వచ్చినపుడే రైతులు వ్యవసాయ రంగముపై ఆసక్తి చూపగలరు. దానికి కావలసిన మార్గాలను అన్వేషించాలి. ముఖ్యంగా పంటల ఉత్పత్తిలో పెరుగుదల, పెట్టుబడి వ్యయం తగ్గింపు, సేంద్రియ వ్యవసాయం, రసాయనిక మందుల నిషేధం, యాంత్రీకరణ, ఉత్పాదక వ్యయం తగ్గింపు, రైతుకు కావలసిన పరపతి తక్కువ వడ్డీ రేటుకు సకాలంలో అందించుట, నాణ్యమైన సరసమైన ధరలలో విత్తనాల పంపిణీ, మంచి గిట్టుబాటు ధరలు కల్పించిన ఎడల రైతుల బతుకులు మారతాయి. రైతుకు ఆదాయం పెరిగితే దేశాభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం 17 రాష్ట్రాలలో రైతు సగటు వార్షిక ఆదాయం కేవలం రూ. 20 వేలు మాత్రమే అంటే నెలకు కేవలం రూ. 1666/- కావున వ్యవసాయరంగాన్ని గాడిలో పెట్టకపోతే చాల తీవ్రసమస్యలు ఎదుర్కోవాలి. గత సంవత్సరం 2015ను ఒకసారి పరిశీలన చేస్తే రోజుకు సగటున 52 మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. మన తెలుగు రాష్ట్రాలలో ప్రధాన పంట అయిన వరిసాగు ఉత్పాదక వ్యయం పెరిగి గిట్టుబాటు ధరలకే రైతులు వ్యవసాయం చెయ్యాలా? వద్దా? అనే మీమాంసంలో ఉన్నారు. కావున వారికి భరోసా యిచ్చుటకు ప్రభుత్వంతో పాటు వ్యవసాయ శాఖ, మన సహకార సంఘములు తమతమ పాత్రను చిత్తశుద్ధితో పోషించి రైతును కష్టాల కడలి నుండి రైతును లాభదాయకత వైపు మళ్ళించాలి. కాబట్టి రైతులు పంటలసాగుకు మంచి ధరలు వచ్చేలా ప్రభుత్వం ప్రయత్నం చెయ్యాలి.

**నష్టపోతున్న రైతన్న:** దేశంలో ఖరీఫ్, రబీ కాలాల్లో సాగుచేసే ముందు ఆయా కాలాల పంటలకు కేంద్రం వేరువేరుగా మద్దతు ధరలు ప్రకటిస్తుంది. జూన్ మొదటి పక్షం నుంచి సెప్టెంబరు నాటికి చేతికి వచ్చే ఖరీఫ్ పంటల ఉత్పత్తులకు ఇపుడు ప్రకటించిన ధరలు వర్తిస్తాయి. దేశంలో ప్రధాన పంట కాలం ఖరీఫ్. రైతులకు ఆదాయం, ప్రజలకు ఆహారం ఇవ్వగలిగే సీజన్ ఇది. రైతుల ఆదాయం ఎంతన్నది నిర్ణయించే ప్రధాన వ్యవసాయ పంటకాలమే ఇది. కానీ వాటికి అందబాటులో ఉండే ధరలు ముందే నష్టాన్ని చూపిస్తున్నాయి. మన రాష్ట్రంలో వరిపంట క్వింటాలు సుమారు 1410 నుండి రూ. 1470/–కి పెంచారు. వాస్తవానికి సరాసరి మన రాష్ట్రంలో వరిపంట క్వింటాలు ఉత్పత్తికయ్యే ఖర్చు రెండు వేల రూపాయలు. ఇక్కడ వరిపంటకు రైతుకు నష్టం సుమారు రూ. 500/–లు నుండి రూ. 600/–లు రూపాయలు. అంతేకాదు ఖరీఫ్‌లో పప్పుదినుసులు కూడా మద్ధతు ధరలు ప్రకటించినా పప్పు దినుసుల పంటలు పండించుట వలన రైతుకు సరియైన గిట్టుబాటు ధరలు లభించుట లేదు. కాని పప్పుదినుసులను విదేశాల నుంచి దిగుమతిచేసుకోవలసి రావడమే దానికి కారణము. కాని మన దేశానికి పప్పుదినుసులు 1 కోటి 75 లక్షల టన్నుల మేర ఉత్పత్తి అవుచున్నా, ఇంకా మన అవసరాలు తీర్చడానికి యింకా 52 లక్షల టన్నులను దిగుమతి చేసుకొంటూ వాటి విలువ సుమారు 400 కోట్లు డాలర్ల విదేశీ మాదకద్రవ్యమును కోల్పోవుచున్నాము. మనదేశములో అపరాల ఉత్పత్తి 4 కోట్ల టన్నులకు పెంచుకొనవలసి ఉన్నది. దానివలన మనిషికి శక్తినిచ్చే ప్రోటీన్లు 38 గ్రాముల నుండి 60 గ్రాములు అందించినట్లు. అయితే దేశజనాభా ఆరోగ్యవంతులుగా ఉండి దేశ సంపద పెరిగి విదేశ మారక నిల్వలను వెచ్చించవలసిన అవసరం లేదు. సరిపడినంత దిగుబడిలేక అపరాల ధరలు ఐదు రెట్లు పెరిగినాయి. కనీస మద్ధతు ధరలు ఎంతమంది రైతులకు అందుతున్నాయన్నది పెద్ద ప్రశ్న. అధిక మద్ధతు ధరలు అందుబాటులో ఉంటే రైతులు ఎక్కువ మొత్తంలో సాగు విస్తీర్ణము పెంచాలి. కాని క్షేత్రస్థాయిలో అలా జరుగుటలేదు. అందుకు ప్రధాన కారణము మద్ధతు ధరలపై రైతులకు

అవగాహన లేకపోవుట మరియు ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం పెరుగుతుందంటే ధరలను ప్రభుత్వం నియంత్రణలో ఉంచటం, సరియైన మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవుట వలన 70% రైతులు మద్ధతు ధరలు కూడా పొందలేక మధ్య దళారీల చేతుల్లో మోసపోవుచున్నారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం మద్ధతు ధరలు నిర్ణయించడంలో ధరల నిర్ణాయక సంఘము దాదాపు 12 అంశాలను పరిగణనలోనికి తీసుకొంటుంది. అవి ఉత్పత్తిధరలు ఉత్పత్తి కారకాల ధరలలో వ్యత్యాసం, మార్కెట్టు ధరలు, సరఫరా గిరాకి పంటల ధరలలో తేడా, పారిశ్రామిక ఖర్చులు, జాతీయ మరియు అంతర్జాతీయ ధరల పరిస్థితి, సబ్సిడీలు, సాగుకయ్యే ఖర్చులు ఆదాయాలను బట్టి మద్ధతు ధర నిర్ణయం ఉంటుంది. ఇన్ని ప్రమాణాలు ఉన్నప్పటికి రైతుకు గిట్టుబాటు ధరలు లభించుట లేదు. దానివలన రైతులు వ్యవసాయాన్ని వదులుకొని ఇతర రంగాల వైపు మళ్ళుచున్నారు. కావున ప్రభుత్వము, వ్యవసాయ అనుబంధ శాఖలు, శాస్త్రవేత్తలు, వ్యవసాయమునకు సంస్కరణలు తీసుకొని వచ్చి పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించుటకు మార్కెటింగ్ శాఖ, సహకార సంఘములను కూడా భాగస్వాములను చేసి రైతు అభివృద్ధికి కృషిచేయవలసి ఉంటుంది.

**వ్యవసాయ రంగంలో సంస్కరణలతోనే గిట్టుబాటు:**

మద్ధతు ధరలు లభించాలి అంటే ప్రభుత్వ యంత్రాంగంలోని అన్ని వ్యవస్థలను సమన్వయము చేయాలి. ముఖ్యంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకొనాలి. ముందుగా రాష్ట్రంలో ఏ ప్రాంతము ఏ పంటలకు అనువుగా ఉంటుందో భూసార పరీక్షలు, నీటి లభ్యత, నాణ్యమైన విత్తనాల సరఫరా, ఎరువులను అందుబాటులో ఉంచుట, నూతన సాంకేతిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించుట, సస్యరక్షణ, మేలు అయిన యాజమాన్య పద్ధతులను ప్రవేశపెట్టుట, యాంత్రీకరణ మొదలగునవి రైతుకు అందుబాటులో ఉంచినట్లయితే పంట ఉత్పాదక పెంపుదల కష్టసాధ్యము ఏదీ కాదు. కాని దీనికి చిత్తశుద్ధి ఉంటే చాలు. తరువాత వ్యవసాయదారుల పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించటానికి మార్కెట్ ధరలో 20 శాతం మాత్రమే వ్యత్యాసం ఉండాలి. లేదా ఉత్పాదక వ్యయము పోను 50 శాతము లాభము ఉండేలా చర్యలు తీసుకోవాలి. డాక్టరు స్వామినాథన్ సిఫారుసులను అమలు చేసినట్లయితే క్రాపు హాలిడేలు, రైతు ఆత్మహత్యలు, రైతుకూలీల వలసలు ఉండవు. అంతేకాదు ఏ రైతు ఏ ఒక్కరి మీద ఆధారపడకుండా రైతు తల ఎత్తుకొని గర్వంగా దేశాభివృద్ధికి పాటుపడగలడు. ఏ రైతుకు ఋణమాఫీ, ఋణవిముక్తి అవసరముండదు. మన రైతే అందరికి సహాయం చేయగలడు. ఇది యదార్థము. ఇక్కడ రైతులతో పాటు ప్రభుత్వము కొన్ని విషయాలలో చొరవ తీసుకోవాలి మరియు ఆదుకోవలసి ఉంటుంది.

**రైతులు చేయవలసిన పనులు:**

1. భూసార పరీక్షలు, నీటిలభ్యత, ఏ పంటకు తమ భూమి అనుకూలమో, బేరీజు వేసుకోవాలి.
2. సేంద్రీయ, సుస్థిర సేద్య విధానాలు చేపట్టడం.
3. పంటలసాగు ఖర్చుల తగ్గింపుపై దృష్టి.
4. పంటల ఉత్పాదకత, నాణ్యత పెంచడం.
5. ఆధునిక, సాంకేతిక వ్యవసాయ పద్ధతుల ఆచరణ
6. సమగ్ర పోషక సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు.
7. వ్యవసాయ శాస్త్రవేత్తల సహకారం.
8. ఆదర్శ రైతుల క్షేత్రాలను సందర్శించి తగు నిర్ణయం తీసుకొనుట.
9. ఉత్పత్తికారకాల వినియోగ సామర్థ్యం పెంపుదల.
10. యాంత్రీకరణ అలవర్చుకొనుట.

**ప్రభుత్వం ఆదుకోవలసిన మార్గాలు:**

1. నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచుట.
2. భూసారము, భూమి వివరాలు, గ్రామాల వారీగా నూతన సాంకేతిక విధానము ద్వారా తెలుసుకొనుట, మరియు అనువైన పంటలను సిఫారసు చేయుట.
3. రైతుకు శాస్త్రీయ, సేంద్రీయ వ్యవసాయముపై నిరంతరం అవగాహన కల్పించుట.
4. ప్రతిసాగు భూమికి పంట భీమాను వర్తింపజేయుట.
5. కనీసం 50 శాతం లాభం ఉండేలా మద్ధతు ధరను ప్రకటించుట.
6. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు.
7. గ్రామాలలో వ్యవసాయేతర ఆదాయ వనరుల కల్పన.
8. రైతుకు అందుబాటులోనికి జాతీయ, అంతర్జాతీయ, మార్కెటింగ్ వ్యవస్థను అందించుట.
9. శీతల గిడ్డంగులు, వేర్‌హౌస్‌లు ఏర్పాటు.

10. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులకు నిరంతరం మార్గదర్శకాలను ఇచ్చుట.

**సహకార సంఘముల పాత్ర:**

రైతులు తమ పంటల ఉత్పత్తిని పెంచుటకు మరియు ఉత్పత్తి అయిన పంటలను మార్కెటింగ్ చేసుకొనుటకు సహకార సంఘముల పాత్ర చాలా ముఖ్య భూమిక వహించాలి. ఎందుకంటే రైతు పండించే పంటను, తిరిగి పంటలను అమ్ముకొనే వరకు ప్రతి దశలోను మన సంఘము ద్వారా రైతుకు కావలసిన వనరులను చేకూర్చినట్లయితే రైతు అభివృద్ధికి, సంఘ అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది.

ఎలా అంటే రైతుకు పండించే పంటకు సరియైన విత్తనాలను ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచుట అవసరమైన యాంత్రీకరణ పరికరాల సరఫరా చేయుట, సరి అయిన సమయంలో కావలసిన పరపతిని అందించుట, పండిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే వరకు గోడౌను సదుపాయం కలుగచేయుట మరియు రైతుల అందరి పంటలను సమిష్టిగా గిట్టుబాటు ధర కల్పించుటలో కృషి చేయుట మరియు యిచ్చిన పంట ఋణాలను, ఇతర ఋణాలను రికవరీ చేసుకొని తద్వారా సంఘ అభివృద్ధికి పాటుపడాలి. సంఘం అభివృద్ధితో పాటు రైతుల అభివృద్ధి, దేశాభివృద్ధి, సమాజాభివృద్ధికి మన సహకార సంఘముల సభ్యులు, పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, సహకార శాఖ మరియు సహకార బ్యాంకులు, సిబ్బంది, సమిష్టి కృషి చేసినట్లు అయిన రాబోవు రోజులలో సహకార సంఘములే దేశాభివృద్ధిలో ముఖ్యభూమిక వహించుట మరియు ఆర్థిక సమానత్వం కొరకు చిన్న సన్నకారు రైతులకు ఏకైక వ్యవస్థయే మన సహకార పరపతి సంఘము. దీనితోపాటు సామాజికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో కూడా సహకార సంఘములు ఒక శక్తిగా చేసి సుస్థిరమైన భవిష్యత్‌ను అందజేయగలవని ఆశిద్దాము.

## సిఏఎస్ పైన చేనేత శిక్షణా కార్యక్రమం

చేనేత సహకార సంఘాలలో "కామన్ అకౌంటింగ్" విధానానికి "క్యాష్" పేరుతో రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగంలో తూర్పు గోదావరి జిల్లా చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, సిబ్బందికి హైదరాబాదులోని "నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్"లో 28-4-2016న ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

సహకార సంఘాల చట్టంలో 116(సి) నిబంధన మేరకు సంఘాలలో సిబ్బంది జీతభత్యాలను అదుపుచేయవలసి ఉంది. సంఘాలలో అవినీతి, అక్రమాలను అరికట్టడం మరియు జరిగిన ట్రాన్సాక్షన్ ఎప్పటికప్పుడు రికార్డు చేయడానికి కంప్యూటర్ల వినియోగం తప్పని సరి. కాగా, చేనేత సహకార సంఘాలలో ప్రక్రియలు చాలా క్లిష్టమైనవి. వస్త్రోత్పత్తికి అవసరమైన ముడిసరుకు, చిలపనూళ్ళు, రకరకాల నంబరు మరియు రకరకాల మిల్లుల నుండి ఖరీదు చేసి, వాటికి రకరకాల రంగులు అద్దించి, చీరలు, ధోవతులు, దుప్పట్లు, తువాళ్ళు, లుంగీలు లాంటి రకరకాల వస్త్రాలు సంఘాలలో ఉత్పత్తి చేయబడతాయి. ఈ ప్రక్రియలన్నింటికి అవసరమైన సాఫ్ట్‌వేర్ తయారుచేయడం పెద్ద సమస్యగా మారిన నేపథ్యంలో, ఈ బాధ్యతను చేనేత జౌళిశాఖ కమీషనరు గారు ఎన్.ఐ.సి. సంస్థకు అప్పజెప్పడం జరిగింది. సంవత్సరం క్రితమే సాఫ్ట్‌వేర్ తయారుకు ఎన్.ఐ.సి. వారు వివిధ జిల్లాల నుండి చేనేత సహకార సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి, వారి అకౌంటింగ్ అవసరాలను చర్చించడం జరిగింది. సాఫ్ట్‌వేర్ రూపొందించి, దానిపై ఒక రోజు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని చేనేత జౌళిశాఖ కమీషనరు శ్రీ పెనుమాక నరేష్ ప్రారంభించి ఉన్నారు. కేంద్రం మంజూరు చేసిన ఆర్.ఆర్.ఆర్. పథకంలో సంఘాలు కంప్యూటర్లు ఖరీదు చేసుకోడానికి రూ. 60,000/-లు కేటాయించబడినందున సంఘాలు వెంటనే కంప్యూటర్లు ఖరీదు చేసుకుని ఎన్.ఐ.సి. వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను వినియోగించుకుని సంఘాలు అభివృద్ధి చెందాలని శ్రీ నరేష్ సంఘాలకు సూచించారు.

చేనేత సహకార సంఘావసరాలకు సాఫ్ట్‌వేర్ రూపొందించడంలో ఎన్.ఐ.సి. వారు చాలా శ్రమించినందున, శిక్షణలో పాల్గొన్న రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్ దొంతంశెట్టి విరూపాక్షం ఎన్.ఐ.సి. వారిని అభినందించారు. చేనేత సహకార సంఘాల అభివృద్ధికి సహకరిస్తున్న చేనేత మరియు జౌళిశాఖ కమీషనరు శ్రీ నరేష్ మరియు వారి సిబ్బందికి విరూపాక్షం కృతజ్ఞతలు తెలిపారు.

# పైర్లలో ఎరువుల వాడకంపై అవగాహన అవసరం



వి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్,
ఆర్‌సిటిసి, రాజమండ్రి

పైర్లకు పోషక పదార్థమును రసాయన ఎరువులు మరియు సేంద్రియ ఎరువుల ద్వారా అందిస్తున్నాము. కనుక ఎరువుల వాడకంపైన రైతులకు అవగాహన ఎంతైనా అవసరం. ఏ పైర్లకైనా ఆక్సిజను, హైడ్రోజను, కార్బన్ కాకుండా 17 పోషకాలు అవసరం. ఈ 17 పోషకాలను ఇవి వినియోగపడే పరిమాణాన్ని బట్టి మూడు భాగాలుగా విభజింపబడును.

1) ప్రధాన పోషక పదార్థములు: ఇందులో నత్రజని, భాస్వరం, పొటాష్ వస్తాయి. ఇది పైర్లకు ఎక్కువ మోతాదులో అవసరం. ఇవి అనేక రకాల ఎరువుల ద్వారా లభ్యమవుతాయి.

2) ద్వితీయశ్రేణి పదార్థాలు: కాల్షియం, మెగ్నీషియం, గంధకం, ఇవి ప్రధాన పోషకాల మోతాదు అవసరం కాదు. అవి పైర్లకు ఎరువుల ద్వారా కానీ, నీటి ద్వారా కాని అందజేయబడతాయి. ఇటీవల కాలంలో గంధకంలోపం చాలా పైర్లలో కనబడుచున్నది. అక్కడక్కడ వరిపైరులో కూడా కనబడుచున్నది.

3) సూక్ష్మపోషక పదార్థాలు: ఇవి ఇనుము, మాంగనీసు, రాగి, జింకు, బోరాన్, మాలిబ్డినం, క్లోరిన్, కోబాల్ట్, సోడియం వెనీడియం మరియు సిలికాన్. జింకు లోపము అన్ని పైర్లలో ప్రతినేలలో కనపడుచున్నది. అదే విధంగా ఇనుములోపం ఎక్కువ మెట్టపైర్లలోను, వరి నార్ల మడులలోను కనబడుచున్నది. సక్రమమైన, సమతుల్యమైన పోషణకు ఏ పోషకపదార్థాల లోపం రాకుండా సమీకృత సమర్థవంతమైన ఎరువుల వాడకం చాలా అవసరం. మనకు లభించే రసాయన ఎరువులు రెండు రకాలు: 1) సూటి ఎరువులు, 2) కాంప్లెక్సు ఎరువులు.

సూటి ఎరువులు: కేవలం నత్రజనిగాని లేదా భాస్వరంగాని, లేదా పొటాష్ గాని అందించగల ఎరువులు అంటాము.

ఉదా: యూరియా, సూపర్ పాస్పేట్ మరియు మ్యూరేటాఫ్ పొటాష్.

1. యూరియా వేసేటప్పుడు పొలంనుండి నీరు తీసి, బురదలో వేసి కలుపు తీసిన మంచిది. యూరియా వేసిన 48 గంటల తరువాత నీరు పెట్టాలి. అలాగే నీరు తీయడానికి అనువుగా పల్లపు భూములలో ఇసుకగాని, మట్టితోగాని యూరియాని, 2:1 నిష్పత్తిలో కలిపి రెండు రోజులు ఉంచిన తరువాత వేయుట వలన నత్రజని నష్టాన్ని తగ్గించవచ్చును. అప్పుడు యూరియా నెమ్మదిగ కరిగి పైరుకు నత్రజని నష్టాన్ని తగ్గించవచ్చును. ఇప్పుడు యూరియా నెమ్మదిగా కరిగి పైరుకు నత్రజని అధికంగా అందుబాటు చేయగల ఇఫ్–కో వారి గ్రాన్యులర్ యూరియా మార్కెట్‌లోనికి 2005 సంవత్సరం నుండి వచ్చి ఉన్నది.
2. నత్రజని ఎరువులను సాగుచేసే పైర్లను బట్టి, నేల స్వభావాన్ని బట్టి వాడుకోవాలి.
3. వరి పైరు అమ్మోనియా రూపంలో ఉన్న నత్రజనిని సులభంగా గ్రహించును. మిగిలిన పైర్లు నైట్రేట్ రూపంలో గాని, అమ్మోనియా రూపంలో ఉన్న నత్రజనిని గాని ఉపయోగించుకుంటాయి. నైట్రేట్ రూపంలో ఉన్న ఎరువులను వేసేటప్పుడు నేల పైపొరలోనే వేసుకోవడం మంచిది. అలాగే అమ్మోనియా రూపంలో ఉన్న నత్రజని ఎరువులను వేసేటప్పుడు నేలలోపలి పొరల్లోపడేలా చూడాలి.
4. పైరు పెరుగుతున్నంత కాలం నత్రజని అవసరం. నత్రజని ఎరువులు నీటిలో కరిగి వృధా అవడానికి అవకాశాలు ఉన్నవి. కాబట్టి వేసే నత్రజని ఎరువులను ఒకే పర్యాయం వేయక, దఫాల వారీగా వేయుట వలన పైరుకు ఎక్కువ రోజులు వినియోగపడుతుంది.
5. నత్రజని ఎరువులను ఏపుగా పెరిగే దశలోను, పూత సమయంలోను వాడుట మంచిది.
6. నత్రజని ఎరువును వాడునపుడు భూమిలో తగినంత తేమ ఉండాలి.
7. ఖరీఫ్ పంట కాలంలో బరువు నేలల్లో చిరుధాన్యపు పైర్లకు ఎరువులను ఒకేమారు దుక్కిలో వాడుట మంచిది. తేలిక నేలల్లో మూడవవంతు దుక్కులో వాడి, మిగతాది దఫాలలో వాడుట మంచిది. రబీ పంటకాలంలో ఒకే మారు దుక్కిలో వాడుట మంచిది. మెట్టభూములలో తగినంత తేమ లేనపుడు యూరియాను పిచికారి చేయుట మంచిది. వాతావరణం మబ్బుగా ఉన్నప్పుడు పిచికారి చేయరాదు. సాయంత్రం 4 గంటల తరువాత పిచికారి చేయడం మంచిది.
8. అమ్మోనియం సల్ఫేటు ఎరువును ఆమ్ల గుణంగల భూములకు, మురుగు నీటి వసతి లేని పరిస్థితులలో వాడటం మంచిది కాదు.
9. కాల్షియం, అమ్మోనియం నైట్రేటును దుక్కిలో వేయడం మంచిది కాదు.
10. యూరియా సమర్థవంతంగా ఉపయోగపడుటకు వేపనూనెతో కలిపి పొలంలో పిచికారి చేయాలి.

# సేంద్రియ సేద్యం - భవిత భద్రం

యం. రామమోహన్
లెక్చరర్, ఆర్‌సిటిసి, రాజమహేంద్రవరం

మన రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని పరిశీలించినట్లయితే ఇటీవల కాలంలో వ్యవసాయం ఆశాజనకంగా లేక చాలా మంది రైతులు వ్యవసాయాన్ని వదిలివేసి ఇతర రంగాలకు తరలిపోవుచున్నారు. దానికి కారణం 1970-75 కాలంలో వచ్చిన పంట దిగుబడులే నేడు కూడా వివిధ పంటల నుండి వచ్చుచున్నది. అనగా వివిధ పంటలలో పంట దిగుబడులు పెరుగుట లేదు. దీనికి కారణము రైతులు వ్యవసాయంలో రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వాడుట, క్రిమిసంహారకాలను మోతాదునకు మించి వాడుట అని వివిధ అధ్యయనముల వలన తేలింది. రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడుట వలన పంటలకు వివిధ తెగుళ్లు, క్రిమికీటకాలు ఆశించుట జరుగును. వీటిని అరికట్టుటకు ఎక్కువగా క్రిమిసంహారకాలను వినియోగించవలసిన అవసరం ఏర్పడుచున్నది. కాబట్టి వ్యవసాయముపై ఖర్చులు పెరిగి ఎక్కువ దిగుబడిని సాధించలేక రైతులు తీవ్రంగా నష్టపోవుట జరుగుచున్నది. అంతేకాక వివిధ పంటల నుండి వచ్చే ఉత్పత్తులు కూడా ఈ రసాయన వ్యర్థ పదార్థములతో కూడి ఉండి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుచున్నాయి. దీనికి పరిష్కారం “సేంద్రీయ వ్యవసాయం”.

**సేంద్రీయ వ్యవసాయం:**

ఎలాంటి రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా, సహజ వనరులతో సాంప్రదాయ పద్ధతులలో పంటల్ని పండించటమే సేంద్రీయ వ్యవసాయం అని చెప్పవచ్చును. ఈ రకమైన వ్యవసాయం వలన భూసారం, ఉత్పాదకత పెరుగుతుంది. సురక్షిత ఆహార ఉత్పత్తికి దోహదపడుతుంది. మన రాష్ట్ర భూములలో సేంద్రీయ కర్బనము చాలా తక్కువగా ఉంది. దీనిని పెంచేందుకు సేంద్రీయ ఎరువులను వాడవచ్చును. ఈ సేంద్రీయ కర్బనం ముఖ్యంగా పచ్చిరొట్ట, వర్మీకంపోస్టు, చెరుకుమడ్డి, కోడిపెంట, మేకలు, పందుల పెంట మొదలగు వాటిలో ఉంటుంది.

**పచ్చిరొట్ట:** రైతులు తమ పొలంలో పంటను తీసివేసిన తరువాత జనుము, జీలుగ, పిల్లిపెసర, అలసంద మొదలైన విత్తనములను జల్లి ఆ పంటను ప్రధాన పంట నాటుటకు ముందుగా భూమిలో కలియదున్నినట్లయితే ఆ పచ్చిరొట్ట మగ్గి తరువాత పంటకు కావలసిన పోషకములను అందించును.

**వర్మీకంపోస్ట్:** సేంద్రీయ వ్యర్థ పదార్థముల మీద ప్రత్యేకమైన వానపాముల్ని వదలి తయారుచేసే ఎరువునే వర్మీకంపోస్ట్ అంటారు. దీనిలో నత్రజని, భాస్వరం, పొటాష్ మొదలగు పోషకాలుంటాయి. దీనిలో పశువుల ఎరువుకన్నా రెట్టింపు స్థాయిలో పోషకములుండును. వ్యవసాయ వ్యర్థములైన చెత్త, ఆకులు, పేడ, పండ్లతొక్కలు, కూరగాయ వ్యర్థాలు వర్మీకంపోస్టు తయారీకి బాగా అనుకూలం. వర్మీకంపోస్ట్ నేలను గుల్లబర్చి, నీటిని పట్టి ఉంచే శక్తిని పెంచుతుంది. ఈ వర్మీకంపోస్టును రైతులే స్వంతంగా తయారుచేసుకొనవచ్చును. దీనివలన రైతులకు ఖర్చులు తగ్గును.

**చెరకుమడ్డి:** చెక్కర ఫ్యాక్టరీలలో పంచదార తయారు చేయునపుడు వచ్చే వ్యర్థపదార్థము చెరకుమడ్డి. దీనిని రైతులు సేంద్రీయ ఎరువుగా తమ పొలములలో ఉపయోగించుకొనవచ్చును. దానిలో కూడా నత్రజని, భాస్వరం, పొటాష్ మొదలగునవి అధికస్థాయిలో ఉండును. ఈ చెరకుమడ్డి కూడా తక్కువ ధరకే రైతులకు లభించును.

**పశువుల, కోళ్ల, పంది, మేకల పెంట:** ఇవి కూడా సేంద్రీయ ఎరువులుగా రైతులకు తమతమ ప్రాంతములలో అందుబాటులో ఉన్నవి. వీటిని సేకరించిన రైతులు కొంతకాలం నిల్వచేసిన తరువాత ఉపయోగించు కొన్నట్లయితే మంచి ఫలితాలు వచ్చును.

సేంద్రీయ వ్యవసాయంలో ఆస్ట్రేలియా, అర్జంటైనా, ఇటలీ, అమెరికా దేశాలు ముందున్నాయి. మనదేశంలో సేంద్రీయ ఉత్పత్తుల ఎగుమతికి “అపెడా” సంస్థ కృషి చేయుచున్నది. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, రైతు సంఘాలు కూడా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

**సేంద్రీయ వ్యవసాయంలోని సమస్యలు:** మన దేశంలో సేంద్రీయ ఎరువులు కావల్సినంత మేర లభించుటలేదు. ఈ విధానంలో వ్యవసాయం ప్రారంభించిన మొదటి 2-3 సంవత్సరాలలో పంట ఉత్పత్తి తక్కువగా ఉంటుంది.

అందువలన రైతులు ఈ విధానం పట్ల ఆసక్తి చూపుటలేదు. సేంద్రీయ ఉత్పత్తులకు ఎటువంటి రాయితీలు లేవు. సేంద్రీయ ఉత్పత్తుల అమ్మకాలు నగరాలు, పట్టణాలకే పరిమితమౌతున్నాయి. చిన్న కమతాలు ఉన్న మనదేశంలో ఈ పద్ధతి ఆచరించడం కష్టమౌతున్నది. ఈ సమస్యలకు పరిష్కారం చూచినట్లయితే రైతులు సేంద్రీయ వ్యవసాయంపై ఆసక్తి చూపుతారు.

**సహకార సంఘాల పాత్ర:** రైతులకు అతి దగ్గరలో అందుబాటులో ఉండి రైతులకు వివిధ సేవలు అందించుచున్న సహకార సంఘములు రైతుల శ్రేయస్సును, సమాజశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తమ సభ్యులైన రైతులు తాము పండించు వివిధ పంటలకు సేంద్రీయ ఎరువులు వాడునట్లుగా ప్రోత్సహించాలి. దీనికిగాను సహకార సంఘాలు వ్యవసాయ శాఖ ఇతర సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని రైతులకు సేంద్రీయ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించవలెను. దీనికి గాను శిక్షణా కార్యక్రమాలను నిర్వహించవలెను. దీనివలన రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఆచరించినట్లయితే వారికి ఉత్పత్తి ఖర్చులు తగ్గి వ్యవసాయం లాభసాటిగా ఉండుటయే గాక వివిధ పంటల ఉత్పత్తులపై విషప్రభావం తగ్గి మేలైన ఆహారం దేశ ప్రజలకు అందించుట జరుగును.

## ఎ.పి.కో ఆపరేటివ్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టరు సమీక్షా సమావేశము

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో. ఆపరేటివ్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టరు/ ఆడిషనల్ రిజిస్ట్రార్ శ్రీ వై ఆలీ అక్బర్ బాషా గారిచే కడప, అనంతపురం సహకార శిక్షణా కేంద్రముల సిబ్బందికి 4-7-2016న కడప సహకార శిక్షణా కేంద్రము నందు సమీక్షా సమావేశము నిర్వహింపబడినది. సదరు సమీక్షా సమావేశము ప్రారంభమునందు ఎపి స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ డైరెక్టరు/కడప సహకార గృహ నిర్మాణ సంస్థ అధ్యక్షులు శ్రీ పి. వి.శేషారెడ్డి మాట్లాడుతూ గతంలో సహకార రంగములో శిక్షణా కార్యక్రమములు నిర్వహిస్తున్న ఎపి స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ తెలంగాణా రాష్ట్రమునకే పరిమితమై పోయినందున గతనెలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ రిజిష్టర్లు నంబరు : ఎ.పి.యస్. సి.యు-07/ 2016 గా నూతనముగా రిజిష్టరు చేసికొనబడినదనియు, సదరు యూనయన్ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ వై ఆలీ అక్బర్ బాషా గారు నియమించబడటం యూనియన్ ఉద్యోగుల అదృష్టమనియు, వీరు సమర్థవంతమైన అధికారి అనియు, వీరి పర్యవేక్షణలో యూనియన్ అభివృద్ధిచెంది సహకార రంగంలో మంచి శిక్షణ కార్యక్రమములు నిర్వహింవజేయుగలరనియు తెలియజేసినారు.

సదరు సమీక్షా సమావేశములో మేనేజింగ్ డైరెక్టరు వై. ఆలి అక్బర్‌బాషా గారు సహకార సిబ్బందికి కొన్ని ప్రధానమైన సూచనలు ఇచ్చినారు. యూనియన్ తరుపున నూతనంగా ముద్రింపబడిన రశీదుపుస్తకాలను సంబంధిత సిబ్బందికి అందజేస్తూ, 1964వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము క్రింద రిజిష్టరు కాబడిన ప్రతిసహకార సంఘము యూనియన్ నందు సభ్యత్వము కొరకు దరఖాస్తు చేసు కొనవచ్చుననియు, దరఖాస్తుతో బాటుగా రూ. 300-00లు షేరుధనము మరియు రూ. 30-00లు ప్రవేశరుసుము చెల్లించవలెనని తెలియజేసివారు. సహకార విద్యాధికారులు, సహకార శిక్షణా కేంద్రము ఉపన్యాసకులు తమకు కేటాయించిన జిల్లాలలో సమన్వయంతో పనిచేసి షేరుధనము., సహకార విద్యానిధి, సహకార సమాచారమునకు వార్షిక చందా వసూలు చేసి యూనియన్ అభివృద్ధికి కృషి చేయవలసినదిగా ఆదేశించారు.

సదరు సమీక్షా సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ వారు సహకారయూనియన్ అభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలు సిబ్బంది నుంచి స్వీకరించిరి. సదరు సమీక్షా సమావేశం నందు కడప సహకార శిక్షణాకేంద్రము ప్రిన్సిపాల్ శ్రీ కె. రామమూర్తి రెడ్డిగారు, ఉపన్యాసకులు శ్రీ కెవిరామారావు, శ్రీ పి.యదుభూషణ్ రెడ్డి, శ్రీ ఆర్. అంజిరెడ్డి, అనంతపురం- రాయలసీమ సహకార శిక్షణా కేంద్రము ప్రిన్సిపాల్ శ్రీ ఎన్.ఎల్. రాజారెడ్డిగారు, డివిజినల్ సహకార అధికారి 'కడప' శ్రీ సి.గురు ప్రకాష్‌గారు, డివిజినల్ సహకార అధికారి 'రాజంపేట' శ్రీ బి.గురప్పగారు, అనంతపురం సహకార శిక్షణా కేంద్రము ఉపన్యాసకులు శ్రీ బి. శ్రీనివాసులుగారు, పాల్గొన్నారు.

అనంతరము కడప మునిసిపల్ ఇండోర్ స్టేడియం ఆవరణలో శ్రీ వై. ఆలీ అక్బర్ బాషా గారు మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యమును కాపాడవలసినదిగా సకల మానవాళి వృక్ష సంపద పెంచవలసినగా తెలుపుచూ కార్యక్రమము జరిపినారు.

# నిరర్థక ఆస్తులు - నివారణ ఉపాయాలు



పిబిఎమ్ఎమ్ కుమార్
డిప్యూటి రిజిస్ట్రార్

సహకార రంగంలో పనిచేయుచున్న వ్యవసాయం, చేనేత సంఘాలు మరియు పట్టణ సహకార బ్యాంకులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఒకటి నిరర్థక ఆస్తులు.

ఆస్తి తనఖా చేయబడి దానిపై రుణములు మంజూరు చేయడము పైన తెలిపిన వ్యవసాయ, చేనేత సహకార సంఘాలలోను మరియు పట్టణ సహకార బ్యాంకులలోను జరుగుతూ ఉంటుంది.

అయితే ఆ తనఖా చేయబడిన ఆస్తికి సంబంధించిన రుణము నిర్ణీత గడువులోగా తిరిగి సంఘము/ బ్యాంకునకు వడ్డీతో సహా తిరిగి చెల్లించబడనిచో దానిని బకాయిగా పేర్కొంటాము.

ఈ విధంగా వడ్డీ వాయిదా లేదా అసలు వాయిదా టర్మ్ లోనుకు సంబంధించి 90 రోజులు గడువుదాటిన యెడల దానిని ఎన్‌పిఏగా పేర్కొంటారు.

అయితే ఓవరు డ్రాఫ్టు సదుపాయంలోను లేదా క్యాష్ క్రెడిటు నందు దీనిని "అవుటాఫ్ ఆర్డరు" అంటారు. మంజూరు చేయబడిన మొత్తము దాటిన యెడల మరియు 90 రోజులలో ఏ విధమయిన జమలు పైన తెల్పిన ఓడి/సిసిఎల్ ఖాతాల నందు జరుగనప్పుడు మరియు ఈ జమలు వడ్డీ క్రింద ఏ మాత్రము సరిపడనప్పుడు అవుటాఫ్ ఆర్డరుగా పరిగణిస్తారు.

తక్కువ కాలవ్యవధిగల పంట రుణాలు రెండు సీజనులు దాటి అసలు లేదా వడ్డీ వాయిదాలు జమ కానియెడల పంట రుణాలకు సంబంధించి ఎన్‌పిఏగా చూస్తారు.

టర్మ్ డిపాజిట్లు, జాతీయ పొదుపు పథకంలో గల డిపాజిట్లు ఇందిరా వికాస పత్రం, కిసాను వికాస పత్రాల నుండి పొందిన అడ్వాన్సులు ఎన్‌పిఏగా చూడరు. అయితే బంగారు ఆభరణములు, ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు ఇతర సెక్యూరిటీలకు ఈ మినహాయింపులేదు.

నిరర్థక ఆస్తులను మూడు విధాలుగా రిజర్వు బ్యాంకు వారు వర్గీకరించారు.

1. వసూలు కాదగిన సబ్-స్టాండర్డు ఆస్తులు.
2. సందేహపు ఆస్తులు.
3. నష్టాలనిచ్చే ఆస్తులు.

**1. సబ్‌స్టాండర్డ్ ఆస్తులు :** ఒక సంవత్సర కాలము లోపల నిరర్థక ఆస్తిగా పరిగణింపబడుచున్న బకాయి.

**2. సందేహపు ఆస్తులు:** ఒక సంవత్సర కాలము సబ్‌స్టాండర్డు వర్గీకరణలో గల బకాయి 50% కన్నా తక్కువ వసూలు గల బకాయి.

**3. నష్టాలనిచ్చు ఆస్తులు :** బకాయి మొత్తములో 10% కూడా వసూలు కాని మొత్తము ఉన్నయెడల సదరు బకాయిని నష్టముల ఆస్తిగా చూడబడుతుంది.

**నిరర్థక ఆస్తుల ప్రొవిజను సూత్రాలు :**

| **బకాయి కాలము** | **ప్రొవిజను శాతం** |
|---|---|
| ఒక సంవత్సర కాలమునకు | 25% |
| ఒకటి నుండి మూడు సం॥ | 50% |
| 3 సం॥ పైబడిన (నష్టాలనిచ్చు ఆస్తులు) | 100% |

**స్టాండర్డు ఆస్తులు :**

ఏ. వ్యవసాయ మరియు చిన్న, సూక్ష్మ రుణాల విభాగం-0.25%

బి) ఇతర లోన్సు మరియు అడ్వాన్సులు - 0.40%

సి) గృహరుణాల విభాగం రంగం - 0.75%

డి) కమర్షియల్ రియల్ ఎస్టేట్ రంగం - 1.00%

**మొండి బకాయిదారులు :**

1. సామర్ధ్యము కలిగి వాయిదా మొత్తములు ఎగవేయు బకాయిదారులు.
2. రుణము పొందిన తర్వాత బకాయిదారుడు ఎందు నిమిత్తం రుణం పొందియున్నాడో ఆ నిమిత్తం ఖర్చుపెట్టనప్పుడు బకాయి అగును.
3. పొందిన రుణమును వేరే నిమిత్తం ఖర్చుచేసినప్పుడు

నిధులను మళ్ళించినపుడు బకాయి అగును.

4. కుటుంబఖర్చులు, డాంబికము కొరకు అనవసర అవసరాలకు రుణములు పొందినప్పుడు బకాయి అగును.

ప్రక్కదారి పట్టిన రుణములు రూ.25 లక్షలకు మించి ఉంటే కేంద్రీయ విజిలెన్సు విభాగమునకు తెలిపిన సందర్భములో దోషులను శిక్షించే అవకాశం ఉంది.

**నివారణ ఉపాయాలు :**

1. సరియైన లబ్ధిదారుల ఎంపిక చేసుకోవడం ముఖ్యం.

2. రుణ గ్రహీతలు తీసుకున్న ధనాన్ని సరియైన రుణ నిమిత్తం ఖర్చు పెట్టేలా చర్య తీసుకోవాలి.

3. తనఖా పెట్టబడిన ఆస్తి వివరాలు కూలంకషంగా తెలుసుకోవాలి. సదరు తనఖా ఆస్తిపై ఎటువంటి నగదు విషయమై తగాదాలు లేవని నిర్ధారించుకోవాలి. దీనికోసం చిన్నపాటి ఎంక్వయిరీ చేసుకోవాలి.

4. సరియైన ఆదాయ వనరులు ఉన్నవా లేవా అని పూర్తిగా నిర్ధారించుకోవాలి. అవసరమయితే అదనపు షూరిటీలు పొంది ఆదాయ వనరులు రుణ వసూలుకు సరిపడా ఉన్నాయా లేవా అని పరిశీలించుకోవాలి.

5. ఎన్‌పిఏగా బకాయిలు పరిణామం చెందకుండానే రుణ వసూలుకు సరియైన చర్యలు తీసుకోవాలి. తరచుగా రుణ వసూలు నిమిత్తం ఫోన్లు చేయాలి. నోటీసులు పంపి చేతులు దులుపుకోకుండా మొక్కుబడిగా ఉండకుండా నిరంతరం ఈ బకాయిలను పర్యవేక్షించాలి.

6. మంచి రుణాల గురించి కూడా ఆలోచన చేయాలి. సకాలంలో సక్రమంగా రుణ వాయిదాలను చెల్లించే రుణగ్రహీతలకు రాయితీ/ డిస్కౌంటు ఇచ్చుట అనే విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఇందువలన సబ్‌స్టాండర్డు బకాయిలన్నీ స్టాండర్డు బకాయిలుగా మరియు రుణాల వసూలు అనుకున్న లక్ష్యానికంటే ముందే వసూలు జరిగే అవకాశం ఉంది.

7. మొండి బకాయిదారుల ఫోటోలను పత్రికలలో ప్రకటించి వారి రుణ బకాయి వివరాలను ప్రదర్శించాలి. రుణ నిధులు ప్రక్కదారి పట్టిన సందర్భంలో తీర్మానం చేసి రుణములను ముందస్తుగా ముగించి వసూలు చర్యలు వేగవంతం చేయాలి.

## రైతన్నల ఆత్మహత్యలపై నీ కోసం నేను

**అక్షరం నిన్ను ఓదారుస్తుందంటే**
**ముప్పూటలా అక్షర భోజనం నేను తినిపిస్తానన్నా**
**కవిత్వం నిన్ను సేదదీరుస్తుందంటే**
**దివారాత్రులూ కవితాసత్రం**
**నేను నిర్మిస్తానన్నా !**
**వ్యవసాయం గాలిలో దీపమై**
**జీవితంలో అప్పుల భారమై**
**ఎగతాళి చేస్తుండడం నిజమేఅయినా**
**చెమటనే చమురుని చేసి**
**బతుకుదివ్వెను వెలిగిస్తున్నోడివి**
**నువ్వారిపోతానంటే**
**నీ కుటుంబమేమైపోవాలి ?**
**వాళ్ళ బతుకులేమైపోవాలి ?**

**ఏరువాక సాగలేదని**
**జీవన నౌక ముంచేస్తామా !?**
**గిట్టుబాటు కాలేదని**
**కట్టెగా కాలిపోతామా !?**
**చితికిపోయామని**
**చితిని పేర్చుకుంటామా !?**

**సాలెపురుగుని చూడు**
**గూడుకట్టుకోడానికి ఎన్ని సార్లు కిందపడుతుందో**
**గొంగళిపురుగుని చూడు**
**సీతాకోకగా ఎగరడానికి ఎంత తపస్సు చేస్తుందో**
**చిట్టి పిచ్చుకను చూడు**
**ఎగిరినప్పుడల్లా ఆకాశాన్ని ఎంతగా మోస్తుందో**
**చిన్న చీమను చూడు**
**పుట్టపేర్చడానికి ఎంత బరువుని మోస్తుందో**

**అల్పజీవులకే ఆత్మస్థైర్యం ఉన్నప్పుడు**
**అన్నీ తెలిసిన మనం**
**బతుకుల్ని అంతం చేసుకుంటామా ?!**

**రైతన్నా ఒక్క అడుగు వెనక్కెయ్యి**
**పది అడుగులు ముందుకు పడతాయి**
**నీ ఒక్క శ్వాస నిలిస్తే మరో పది శ్వాసలు వెలుగుతాయి**

**ఈ ధైర్యవచనాలు హితభోద కాదు సుమా**

గ్రామ్స్ : ఏపిఎస్‌సి యూనియన్
E-mail : apscu.vijayawada@gmail.com
ఫోన్ : 040 – 27674148

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్

## విజయవాడ

## ఒకటవ బ్యాచ్ డి.సి.ఎమ్ & సీ.ఏ కోర్సు, 2016–17 సం॥నకు, ప్రవేశానికై ధరఖాస్తు ఫారం

1. అభ్యర్థి పేరు : ______________________
2. తండ్రి పేరు : ______________________
3. పుట్టిన తేదీ మరియు 1-9-2016 నాటికి వయస్సు : ______________________
4. చిరునామా (పిన్‌కోడ్‌తో సహా) స్పష్టంగా వ్రాయాలి : ______________________
5. ఫోన్ / సెల్ నెంబరు : ______________________
   ఈ–మెయిల్ : ______________________
6. విద్యార్హతలు (సర్టిఫికేట్లు మరియు మార్కుల జాబితా కాపీలు జతచేయవలెను) : ______________________
7. 1-9-2016 నాటికి ఎంత సర్వీసు పూర్తయినది (అభ్యర్థి ఉద్యోగి అయినట్లయితే) : ______________________
8. బ్యాంకు ద్వారా ఫీజు చెల్లింపు తేదీ లేదా డిమాండ్ డ్రాఫ్టు నెంబరు, తేదీ, బ్యాంకు పేరు : ______________________
9. మీ సమీపంలోని ట్రైనింగ్ సెంటరు పేరు : ______________________

నేను పైన పేర్కొన్న వివరాలు సరైనవేనని ధృవీకరిస్తున్నాను.

తేది :

అభ్యర్థి సంతకము

### సర్వీసు సర్టిఫికేట్ (అభ్యర్థి ఉద్యోగి అయినట్లయితే)

శ్రీ..........................................తండ్రిపేరు..........................................ప్రస్తుతము......................
................లో ..............................నుండి...........................................రూ॥ల నెల వారి వేతనముపై పని చేయుచున్నారు. శిక్షణా కాలంలో పై ఉద్యోగి జీతంతో పాటుగా, శిక్షణ మరియు సంబంధిత టూర్‌కు అయ్యే వ్యయాన్ని భరిస్తామని సంఘం హామీ ఇస్తున్నది. శిక్షణా కాలం పూర్తయిన పిదప కనీసం మూడేళ్ళు అతని / ఆమె సేవలను వినియోగించుకొంటామని హామీ ఇస్తున్నాము. పై ఉద్యోగి నియామకానికై మరియు ఈ శిక్షణా కార్యక్రమానికి అతనిని స్పాన్సర్ చేయడానికై పాలకవర్గం వారు చేసిన తీర్మానాల ప్రతులు మరియు ఉద్యోగి సంఘంలో చేరిన తేదీల పత్రాల కాపీలు జతచేయడమైనది.

తేది :

ప్రెసిడెంటు / చీఫ్ ఎగ్జిక్యూటివ్ సంతకం

**సంఘపు స్టాంపు / ముద్ర**

☞ **నోటు :** అభ్యర్థి ఉద్యోగి అయినట్లయితే, ఆ సంఘ ప్రెసిడెంట్ లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఫోటోపై సంతకం చేయవలెను.

# కోర్సు వివరములు

| | | | |
|---|---|---|---|
| 1. | కోర్సు పేరు | : | డిప్లొమా ఇన్ కో ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ |
| 2. | శిక్షణా కాలవ్యవధి | : | 20 వారాలు |
| 3. | విద్యార్హతులు | : | అభ్యర్థి సహకార సంస్థ ఉద్యోగి అయినట్లయితే ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణతతో పాటు మూడు సంవత్సరాల ఉద్యోగానుభవం. ఇతరులకు ఇంటర్మీడియేట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత |
| 4. | 1-9-2016 నాటికి అభ్యర్థి వయస్సు | : | 18 సంవత్సరాలకు ఎక్కువ |
| 5. | కోర్సు ప్రారంభమయ్యే తేది | : | 17-10-2016 |
| 6. | కోర్స్ ఫీజు (రిజిస్ట్రేషన్ ఫీ మరియు కోర్స్‌మెటీరియల్‌తో ధర కలిపి) | : | రూ. 6900/- ఈ ఫీజును ఆన్‌లైన్ ద్వారా ఎస్.బి. అకౌంట్ నెం. **SB A/c 070510100030345**, ఆంధ్రా బ్యాంక్, అబిడ్స్ బ్రాంచి, హైదరాబాద్‌లో చెల్లించవలెను సదరు చెల్లింపు స్లిప్‌ను దరఖాస్తుతో పాటు జతపరచవలెను<br>లేదా<br>రూ. 6900/-లకు గాను ఏదైనా జాతీయ బ్యాంకు నుండి అకౌంటు పేయీ డిమాండ్ డ్రాఫ్టను ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్‌కు చెల్లించే విధంగా తీయవలెను. |
| 7. | పూర్తి చేసిన దరఖాస్తులను పంపవలసిన చిరునామా | : | మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రక్కన, ఆం.ప్ర.హౌస్‌ఫెడ్, 2వ అంతస్తు, బాగ్‌లింగంపల్లి, హైదరాబాదు - 500 044. |
| 8. | ధరఖాస్తులు చేరవలసిన చివరి తేది | : | 10-10-2016 |

☞ **<u>నోటు</u> :** కట్టిన ఫీజును వాపసు చేయడం లేదా రాబోయే కోర్సులకు బదలాయించడం జరుగదు.

## <u>కో ఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ల యొక్క చిరునామాలు</u>

**The Principal,**
**Vijayawada Cooperative Training Centre**
D.No.13-54, 1st Road,
Pinnamaneni Teachers Colony,
Kanuru, Near Dhanekula Kalyana Mandapam,
VIJAYAWADA-520 007.
**Cell No. 9440738527**

**The Principal,**
**Ramadas Cooperative Training Centre,**
Gandhipuram-2, RAJAHMUNDRY-3,
East Godavari District.
**Cell No..9010138494**

**The Principal,**
**Cooperative Training Centre,**
Ist Floor Indoor Stadium,
Besides: District Sports Authority,
Municipal Stadium, Madras Road.,
KADAPA, YSR District -516001.

**The Principal,**
**Rayalaseema Coop. Training Centre,**
Ram Nagar,
ANANTAPUR – 515 001.
Cell No.9247883491

# నీరు – లభ్యత – వినియోగం (నీటి నిర్వహణ)

ఆర్. శ్రీనివాసరావు
లెక్చరర్, ఆర్‌సిటిసి, రాజమహేంద్రవరం

1) భూమిపై నివసించే జీవకోటికి నీరు కూడా ప్రధానమైనది. ప్రకృతి వరప్రసాదమైన వర్షపునీటితో జనావళి తమ అవసరాలకు ఉపయోగించు కుంటున్నది ఆరోవంతు కన్న తక్కువ. మరో వైపు త్రాగునీరు, సాగునీరు కొరతతో దేశం అల్లాడుతున్నది. వివిధ రూపాల్లో వృధాగా పోతున్న నీటి వనరులను సద్వినియోగం చేసుకొనగలిగితే నీటి అవసరాలను, సులభంగా అధిగమించవచ్చును. అందుకోసం కావలసిన ప్రణాళికలు, ప్రత్యామ్నాయాలు తయారు చేసుకొని ఎక్కడ నీటిని అక్కడ నిల్వ చేసుకోవాలి.

2) భూమిపై చెరువులు, వాగులు, వంకలు, గుంటలు, నదులు వాన నీటితో నిండుతాయి. భూమిలోపల నిక్షిప్తమైన నీటి వనరులు కూడా వర్షాల ఆధారముగానే సమకూరుతాయి. ఈ నీటిని బావులు, బోర్ల ద్వారా తాగునీటికి, సాగునీటికి, పశుపోషణకు, పారిశ్రామిక నిర్వహణ మొదలగు వాటికి ఉపయోగించుకొంటాము. మనదేశంలో సామాన్యంగా రుతుపవనాలను అనుసరించి నిర్ణీత సమయంలో వర్షాలు కురుస్తుంటాయి. (కాని ఇప్పుడు తుఫాను వాయుుగుండాలు వచ్చినప్పుడే వర్షాలు కురుస్తున్నాయి). దీనికి ముఖ్య ఆధారం, భూభాగానికి మూడురెట్లు అధికంగా ఉన్న సముద్ర జాలాల నుండి వాతావరణంలో ఆవిరి రూపంలో వెళుతున్న నీరు మేఘాలుగా పయనిస్తున్న ఈ నీటి ఆవిరిని భూమిపై వర్షిస్తుంది. స్థానిక వాతావరణ పరిస్థితులే ఈ వర్షాలను అధికంగా ప్రభావితం చేస్తాయి. నేలపై గల పొడిగాలులు అల్పపీడన పరిస్థితులు కల్పించుటలో ఆయా ప్రాంతాలలో వర్షపు జల్లులు పడుతుంటాయి.

3) ప్రపంచవ్యాప్తంగా నీటికొరత ముంచుకొస్తుంది. పెరుగుచున్న జనాభా, పరిశ్రమలు, వ్యవసాయ అవసరాలకు తలసరి నీటి లభ్యత క్రమేపీ తగ్గుచూ వస్తుంది. 1990 సం॥లో సగటు నీటి లభ్యత రెండువేల ఘనపు మీటర్లు ఉంటే తక్కిన దశలు 40 వరకూ ఉన్నాయి. ఏటా ఈ సంఖ్య పెరుగుచూ వస్తుంది. వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహ అవసరాలకు భూగర్భ జలాలను అధికంగా ఉపయోగించు దేశాల జాబితాలో చైనా, ఇండియా, ఇండోనేషియా, మెక్సికో, థాయ్‌లాండ్, ఉత్తరాఫ్రికా ప్రాంతాలు ప్రయోజన మైనవి.

నీటి వినియోగంలో వ్యవసాయానిదే ప్రథమస్థానం. అయినా ఉపరితల నీటివనరులను ఎక్కువగా వినియోగించుకోలేక పోవుచున్నాము. దేశంలో వ్యవసాయయోగ్యమైన 50 కోట్ల ఎకరాలలో 20 కోట్ల ఎకరాలకే నీటి సౌకర్యముంది. మిగిలిన 30 కోట్ల ఎకరాలు వర్షాధారంగా సాగు చేయుచున్నారు. వీటితో 15 కోట్ల ఎకరాలకు నీటి వసతి కల్పించే అవకాశాలు ఉన్నాయి. వాటిని వినియోగించుకొనే అవకాశమునకు పాలకులు, అధికారులు, తగుచర్యలు చేపట్టాలి. ఎందుకంటే చైనా తరువాత అధిక విస్తీర్ణానికి సాగునీటి వనరులున్న దేశము మనదే. సాగు నీటి వసతులుగల వ్యవసాయ భూముల్లో ఉపరితల నీటి వనరుల నుంచి అనగా కాలువలు, చెరువులు, కుంటల ద్వారా జలాలు అందుచున్నవిస్తీర్ణము 40 శాతము మాత్రమే, మిగిలిన 60% భూగర్భ వనరుల ద్వారా సాగు అవుచున్నది. కాబట్టి ఉపరితల నీటి వనరుల క్రింద సాగు విస్తీర్ణము పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. సాగునీటి సౌకర్యమున్న భూములనుండి ప్రామాణిక పంట ఉత్పత్తి వస్తుంది. కాని వర్షాధారముగల భూమి నుండి పంట ఉత్పత్తి నమ్మకముగా తీసుకోలేము. అంతేగాక భూగర్భ జలాలను అధికంగా వినియోగించే దేశములలో మనదేశము ప్రథమ స్థానంలో ఉన్నది. కావున రాబోవు రోజులలో వృధాగా పోయే నీటిని ఎక్కడికక్కడ ఒడిసిపట్టి, చెరువులు, కుంటలు నింపుకోవడం, భూగర్భంలోనికి ఇంకే చర్యలు తీసుకోవడంపై శ్రద్ధ తీసుకోవాలి. పెద్ద ఆనకట్టలు, ప్రాజెక్టులు ఖర్చు జాప్యంతో కూడుచున్నవి. నీటికి కటకట పెరగకముందే స్వల్పకాలంలో చేపట్ట దగ్గ ఇలాంటి ప్రయత్నాలకు తగు చర్యలను చేపట్టాలి. అదే విధంగా భూగర్భ జలాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి. అవసరం మేరకే నీటిని వాడుకోవాలి. సేద్యానికి ఆధునిక వసతులైన బింధుసేద్యం, డ్రిప్పు మొదలగు వాటి ద్వారా చేపట్టాలి. విఘాత సేద్య పద్ధతుల ద్వారా తేమ ఎక్కువ రోజులు, నేలలో నిలువ చేసేటట్లు చేయుట, సకాలంలో కలుపు నివారణ, మొక్కల మధ్య నేలపై వ్యవసాయ వ్యర్థాలను కప్పడం వంటి పద్ధతులను, తేమ నివారణకు దోహద పడతాయి. తేమ ఎక్కువై నీరు నిలిచినా వేళ్ళు కుల్లటం, మురుగుదిబ్బలో భూములు చౌడు, బెరడులాంటివి జరుగుతాయి. నీరు పారించే సౌకర్యాలతో పాటు అధిక తేమ, వర్షపు నీటిని బయటకుపోయే మురుగు విధానము అవసరమైనపుడు నీటిని

నిల్వ చేసుకొనే సదుపాయములపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరమున్నది.

అనేక సందర్భాలలో సకాలంలో వర్షాలు పడకపోవుట, అకాలంలో విపరీతంగా వర్షాలు పడుట వలన పంటలకు నష్టం వాటిల్లుచున్నది. వాతావరణ పరిస్థితులను శాసించే అవకాశం లేనందున ఆయా సందర్భంలో నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి. దేశంలో, రాష్ట్రంలో ఈ దిశగా చేపట్టిన చర్యలు చాలా తక్కువ. సమయానుకూలంగా సేధ్యపు పద్ధతులు, పంటలు, పంటరకాలు మార్చుకుంటూ, ముందుకు సాగాల్సిన తరుణమిది. ఇప్పటికే రుతుపవనాలు గతి తప్పాయి. నైరుతి రుతుపవనాల ద్వారా దేశంలో వివిధ ప్రాంతాలకు ముఖ్యంగా మనరాష్ట్రంలో అధిక భాగానికి 73% వర్షపాతము లభించాల్సి ఉంది. గడిచిన పదేళ్ల జూన్, సెప్టెంబరు మాసాలలో వర్షాలు తగ్గి జూలై, ఆగస్టులో పెరుగుతున్నాయి. ఈ రెండు మాసాలలో సుమారు 45% సాలుసరి వర్షపాతం నమోదు కాక,జూన్, సెప్టెంబరు మాసాల్లో 28% మేర వర్షాలు పడుచున్నాయి. ఇది నిలకడగా ఉండకపోవచ్చును. కావున వర్షపు నీటిని ఎక్కడికక్కడ, కుంటలు చెరువులు నింపుకొని వాటి ద్వారా ఉపరితల వినియోగంతో పాటు భూగర్భ జలవనరులను పెంపొందించుకోవాలి. లోటు ఏర్పడినపుడు ఒకటి రెండు అడుగులు, నీరు పొందే ఏర్పాటు చేసుకోవాలి. లేకుంటే రానున్న కాలంలో నీటి కోసం యుద్ధాలు, కొరతలు ఎదుర్కొనవలసి రావచ్చును. ముఖ్యంగా ఆహార భద్రతకు, గ్రామీణ జీవనోపాధికి ముప్పు ఏర్పడుతుంది. తద్వారా జాతీయ స్థూల ఆదాయము తగ్గును. దేశం ఆర్థికాభివృద్ధికి చేటు వచ్చే ప్రమాదమున్నది. తాగునీటికి కరువు ఏర్పడవచ్చును.

అవసరమైనపుడు, వర్షాభావ పరిస్థితులు అవసరం లేనప్పుడు అధిక వర్షాలు పంటలపై గ్రామీణ జీవన ప్రమాదాలపైన దేశ, ఆర్థిక, సామాజిక రంగాలపై ప్రభావము చూపుతాయి. ముందస్తు వ్యూహాలతో కొంతమేర ఈ ప్రతికూలతను అధిగమించవచ్చును. వానలు ఎక్కువగా కురిసినపుడు ఈ నీటిని నిలవచేసుకొని, తాగునీటికి, సాగునీటికి, విద్యుతుత్పత్తికి, పరిశ్రమలకు, చెరువులు, కుంటలు నింపడానికి వినియోగించుకోవాలి. బహుళ ప్రయోజనకర నీటి ప్రాజెక్టులు రూపకల్పన నిర్మాణ, నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాంతాలకు రాజకీయాలకు అతీతంగా నిర్వహించగలిగితే జాతికి ప్రయోజనం కలుగుతుంది. ప్రాంతాల వారిగా నీటి లభ్యతను బట్టి, చిన్న నీటి వనరులు, అభివృద్ధికి ఆయా జిల్లాలు, రాష్ట్రాలాభివృద్ధి ప్రణాళికల్లో చోటు కల్పించి వినియోగదారుల భాగస్వామ్యంలో వీటికి అవసరమైన నిర్మాణాలు చేపట్టే బాధ్యతలు అప్పగిస్తే అనతికాలంలో మెరుగుపడతాయి.

కావున నీటి లభ్యత, నీటి వనరులను సద్వినియోగముచేసుకొనుటకు ప్రజలను చైతన్యపరచి వారిని భాగస్వాములు చేయవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "నీరు-చెట్టు" తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం "మిషన్ భగీరథ" వంటి బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రసారమాధ్యమాల ద్వారా, సామాజిక వేత్తల ద్వారా ఎంతో ప్రచారం చేయుచున్నా దిగువ స్థాయిలో ఆశించిన ఫలితాలను సాధించలేకపోవుచున్నాము.

పూర్వకాలంలో ఆస్తులు, సంపద కొరకు యుద్ధాలు జరిగేవి. ప్రస్తుతము నీటికోసం యుద్ధాలు చేసుకొనే స్థితి వచ్చినది. కావున ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పోరేటు సంస్థలు, సామాజిక వేత్తలు, ప్రసారమాధ్యమాలు, సినీ ప్రముఖులు, కళాకారులు, ప్రభుత్వ అంతర్జాతీయ ఖ్యాతిని అర్పించిన ప్రముఖుల సందేశంతో చిన్న డాక్యుమెంటరీ ద్వారా ప్రచారం చెయ్యాలి. ఇలా ప్రతి ఒక్కరు నీటి వనరులు సంరక్షించుకొనవలసిన బాధ్యత అందరిపైన ఉన్నది. ఉన్న నీటిని వృధా కాకుండా, వర్షపు నీటిని ఒడిసిపట్టుకొని వాటిని సముద్రము పాలు కాకుండా చక్కని చర్యలు చేపట్టవలసిన సమయం ఆసన్నమైనది.

నగదును ఏవిధంగా భద్రపరచుకొని అవసరానికి అనుగుణంగా వినియోగించుకొంటున్నామో అదే విధంగా నీటిని వర్షాకాలంలో ఎక్కడికక్కడ నిల్వ చేసుకొని దుబారా చేయకుండా అవసరానికి మాత్రమే వాడుకొంటూ వాటర్ బాత్‌ను ఎక్కడికక్కడ ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా భూగర్భ జలాల నిల్వ పెరుగుతుంది. అదే విధంగా ప్రతి వ్యవసాయదారుడు బోరుబావి ఉన్న చోట కనీసం 10 మీటర్లు పొడుగు, వెడల్పుతో 2 మీటర్ల లోతు ఉన్న నీటి గుంటలు త్రవ్వాలి అనే నిబంధన తేవాలి. ప్రతి గృహనిర్మాణ ప్రదేశంలో ఇంకుడు గుంట ఉండాలి అనే నిబంధన చట్టబద్ధత కావాలి. దీనికి అవసరమైన రాయితీని ప్రభుత్వం వారు, స్వచ్ఛంద సంస్థలు, కార్పోరేటు సంస్థల వారికి ఆర్థికపరమైన సహాయం అందించినట్లయితే నీటి సమస్యను అధిగమించవచ్చును. దీనికి కావలసినది ప్రభుత్వంలో ఉన్నవారు మాత్రమే కాకుండా అధికారులు, అనధికారులు, ప్రజలు, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ఒకనిబద్ధతతో వ్యవహరించిన నీటి లభ్యత - వినియోగంతో రైతులు, ప్రజలు, చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, పాడిపంటలు కలిగి సుఖసంతోషాలతో ఆనందకరమైన జీవితముంటుంది. కావున అందరూ నీటి చుక్కను ఒడిసిపట్టుకొని సంరక్షించుకొని వాటిని చక్కగా సద్వినియోగం చేసుకొనగలరని నా విజ్ఞప్తి,

# పంటలలో సూక్ష్మపోషకాల లోపాలు-చేపట్టవలసిన నివారణ చర్యలు



శ్యామ్‌సన్ చిట్టూరి
డిఆర్/లెక్చరర్, సి.టి.సి,
విజయవాడ

పంటల పెరుగుదలకు ప్రధాన పోషకాలతోపాటు సూక్ష్మ పోషకాల అవసరం కూడా చాలా ముఖ్యం. ప్రధాన పోషకాలు అందుబాటులో ఉన్నా సూక్ష్మ పోషకాల లోపాలుంటే దిగుబడులు తగ్గుతాయి. అందువలన సూక్ష్మ లోపాలుంటే వాటిని సాధ్యమయినంత వరకు నేలలోనే వాటికి సంబంధించిన ఎరువులను వేసుకొని లోపాలు పంటలపైకి రాకుండా నివారించుకోవచ్చు. సూక్ష్మ లోపంలో జింకు లోపం ప్రధానంగానూ, దాని తరువాత ఇనుము, బోరాన్ లోపాలు అక్కడక్కడా కనిపిస్తాయి. రాగి, మాంగనీస్ లోపాలు మన నేలలో గమనించలేదు.

సూక్ష్మ లోపాలలో జింకులోపం దాదాపు అన్ని జిల్లాల నేలల్లో గమనించడం జరిగినది. జింకు లోపం సాధారణంగా దాళ్వావరిలో, మొక్కజొన్న, అపరాలలో కనిపిస్తుంది. వరిలో జింకులోపం మెరక తీసిన పొలాలలో చివకని లేక మాగని సేంద్రీయ పదార్థం వేసిన నేలల్లో, చౌడు మరియు ఉప్పునేలల్లో, భాస్వరం ఎరువు ఎక్కువగా వేసిన నేలల్లో కనిపిస్తుంది. జింకు లోపం వల్ల దాళ్వావరిలో నాటిన 2 నుండి 4 వారాలలో మొక్క పైనుండి 3 లేదా 4వ ఆకు మధ్య ఈనెతెల్లగా పాలిపోతుంది. ఆ తరువాత ఆకు కొన బాగా ఆకు పచ్చరంగులోనే ఉండి ఆకు మధ్య భాగంలో ఇటుక రంగు లేదా తుప్పు మచ్చులు ఏర్పడతాయి.

మొక్క జొన్నలో జింకులోపం వల్ల లేత ఆకుల్లో మధ్య ఈనె సమాంతరంగా తెలుపు లేదా చార ఏర్పడి మొక్క గిడసబారి ఉంటుంది. లోపం తీవ్రత ఎక్కువైనప్పుడు ఆకులు ఎరువు రంగులోకి మారి ఆకుపై మచ్చులు ఏర్పడతాయి. అపరాలలో జింకులోపం వల్ల మొక్కలు గిడసబారిపోయి లేత ఆకుపచ్చ లేక తెలుపు మచ్చులు వచ్చి ఆకులు చిన్నవిగా మారి కణుపులు దగ్గరగా ఉండి మొక్క గుబురుగా ఆలస్యంగా పెరుగుతుంది.

జింకు మరియు ఇనుము లోపములు ప్రధానమయిన సమస్యలు. మనరాష్ట్రంలో 5శాతం మట్టి నమూనాల్లో ఇనుము లోపం గమనించబడింది. ఇనుము లోపం సున్నం అధికంగా ఉండే నేలల్లో మరియు సాగునీటిలో కార్బొనేట్లు, బైకార్బొనేట్లు అధికంగా ఉండే సందర్భాలలో కనిపిస్తుంది.

ఇనుము లోపం వరిలో మెట్టనారుమడుల్లో నీటి ఎద్దడి ఉన్నప్పుడు ఆకులు ఈనెల మధ్యభాగం పత్రహరితాన్ని కోల్పోయి పసుపుగా మారుతుంది. లోపం తీవ్రం అయ్యేకొద్ది ఆకులు క్రమంగా పాలిపోయి తెల్లగామారి ఎండిపోతాయి. ఇతర పంటల్లో కూడా ఇదే విధమైన లక్షణాలు లేత ఆకుల్లో కనిపించి మొక్క పెరుగుదల కుంటుపడుతుంది.

పై విధమైన లోపాలను రైతులు గ్రహించినపుడు అశ్రద్ధ చేయకుండా తగిన సూక్ష్మ రసాయన ఎరువులను వ్యవసాయ అధికారుల సూచనతో నివారణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు పొందాలి.

## విద్యానిధి చెల్లింపునకై విజ్ఞప్తి

**రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సహకార ఉద్యమ ప్రగతికి సహకార శిక్షణ, విద్యల యొక్క ఆవశ్యకతను గుర్తించి, విద్యానిధిని ఏర్పాటు చేసింది. దాని వినియోగానికి ప్రత్యేక సెక్షన్ 44 (ఎ), నిబంధన 36 (ఎ)ను చట్టంలో పొందుపరచిన విషయం విదితమే. ప్రస్తుతం ప్రతి సంఘం తన స్థూల ఆదాయం నుండి 1 శాతం, నిబంధన 36 (ఎ)లో పేర్కొన్న గరిష్ట పరిమితికి లోబడి సహకార విద్యానిధికి కేటాయించాలి. ఈ మొత్తం నుండి 30 శాతాన్ని అడిట్ నివేదిక అందిన ఒక నెలలోపు లేదా అక్టోబర్ 31 లోపు ఏది ముందైతే ఆ తేదీలోపల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లి., విజయవాడ వారికి చెల్లించాలి.**

**- మేనేజింగ్ డైరెక్టర్**

# కళావైభవానికి సాక్షి - లేపాక్షి!



కె. తిరుపతయ్య
డిప్యూటీ రిజిస్ట్రార్

విజయనగర పాలకుల కళాభిమానానికి, నాటి కళాకారుల నైపుణ్యానికి నిలువుటద్దం లేపాక్షి. అనంతపురం జిల్లాలోని ఈ క్షేత్రాన్ని అద్భుతరాయల కాలంలో కోశాధికారిగా పని చేసిన విరూపణ్ణ పదిహేనో శతాబ్దంలో నిర్మించినట్లు శాసనాలు చెబుతున్నాయి. కూర్మగిరి కొండపైన వెలసిన



లేపాక్షి ప్రముఖ వాణిజ్య కేంద్రంగా భాసిల్లింది. పునాదులు లేకుండా అక్కడ ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేయడం విశేషం. ఆలయంలో ప్రధాన దేవుడు వీరభద్ర స్వామి. వీరభద్రుడు కోపోద్రిక్తుడు కాబట్టి ఆయన చూపులు నేరుగా ఊరిపైన పడకుండా ప్రధాన ద్వారాన్ని కుడివైపున ఏర్పాటు చేశారు. భక్తులు ఎడమవైపున్న ప్రాకారంలో నుంచి ప్రవేశించి స్వామిని దర్శించుకుంటారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద వీరభద్రస్వామి వర్ణచిత్రం ప్రధానాలయం పైకప్పులో దర్శనమిస్తుంది. ఆలయంలో 876 స్తంభాలుండగా 246 స్తంభాలపైన చెక్కిన శిల్పాలు నాటి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి.

**బసవయ్య కీర్తి:**

లేపాక్షి క్షేత్రానికి అసలైన అందం ఆలయ ప్రాకారంలో గంభీరంగా కూర్చున్న నందీశ్వరుడి విగ్రహమే. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఏకరాతి విగ్రహం ఆలయంలో మహాలింగానికి ఎదురుగా కనిపిస్తుంది. ఒకే రాయిని అంత భారీ విగ్రహంగా మలచడమే అద్భుతమైతే, అందులనే చిన్నచిన్న విషయాలు శిల్పుల నైపుణ్యానికి తార్కాణాలు. నంది మెడలో 29 గంటలున్న మెడపట్టి, 18 మువ్వలపట్టీ, దానిపైన 27 రుద్రమాలను అందంగా చెక్కి, వీపుపై భాగంలో శివలింగాన్ని మలిచారు. ఈ కళాత్మకతకు అబ్బురపడి అడివి బాపిరాజు 'లేపాక్షి బసవయ్య లేచి రావయ్య' అని కీర్తిస్తే, కర్ణాటక ప్రభుత్వం ముచ్చటపడి ఈ నందినే తమ రాజముద్రగా చేసుకుంది.

**అగస్త్యముని తపోబలం:**

లేపాక్షి క్షేత్ర నిర్మాణానికి ముందే కొండపైన వేరే చిన్నచిన్న ఆలయాలు ఉన్నట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. అగస్త్య మహాముని ఆ కొండపైన కొంతకాలం తపస్సు చేసి



వీరభద్రుని ఆలయం నిర్మించాడని స్కందపురాణ సారాంశం. రావణుడు సీతను అపహరించి లంకకు తీసుకెళుతుండగా దారిలో జటాయు పక్షి అడ్డుకుంటుంది. లేపాక్షి కొండపైనే జటాయువుకీ, రావణుడికీ మధ్య యుద్ధం జరుగుతుంది. ఆ సమయంలో జటాయువు రెక్కలు తెగి ఆ కొండపైనే పడిందనీ, తరువాత రాముడు దాన్ని చేరదీసి 'లే పక్షీ' అనడంతో, క్షేత్రానికి లేపాక్షి అన్న పేరు వచ్చిందన్నది ఓ కథనం. ఇతర ఆలయాలకు భిన్నంగా లేపాక్షిలో చేతిలో దంతం, బొజ్జకు పామును చుట్టుకున్న భారీ వినాయకుడు భక్తులకు దర్శనమిస్తాడు.

**వేలాడే స్తంభం:**

లేపాక్షి క్షేత్రంలోని నాట్య మండపం శిల్పకళకు

పెట్టింది పేరు. ఆయన గర్భగుడి ముందుండే ఈ మండపాన్ని 70 స్తంభాలతో నిర్మించారు. మధ్యలోని 12 స్తంభాలపైన రంభ నాట్యం చేస్తుండగా దత్తాత్రేయుడు, నటరాజు, చంద్రుడు, శివుడు, పార్వతి, తుంబురుడు, బ్రహ్మ తదితర విధ్వాంసులు సంగీత వాద్యాలతో నిల్చున్నట్లూ, నాట్యాచారుడు భృంగీశ్వరుడు రంభకు నాట్యం నేర్పుతున్నట్లు అద్భుతంగా నిలిచారు. మండపం పైకప్పులో వందరేకుల పద్మాన్నీ, దానిపైనే అష్టదిక్పాలకులనూ చెక్కి తమ కళా నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ నాట్యమండపం మూలలోనే నేలను తాకకుండా పైకప్పు ఆధారంగా గాల్లో వేలాడే ఎనిమిది అడుగుల స్తంభం చూపరులను కట్టిపడేస్తుంది. 1902లో హయిల్డన్ అనే బ్రిటీష్ ఇంజనీరు వేలాడే స్తంభాన్ని పరీక్షించడానికి దాన్ని పక్కకు నెట్టించాడనీ, దాంతో మిగతా స్తంభాలన్నీ కదిలాయనీ చెబుతారు. అందుకే దాన్ని మూలాధార స్తంభమనీ పిలుస్తారు.

**ఏడు తలల నాగేంద్రుడు:**

ఆలయంలో పగుళ్లతో కనిపించే నాగేంద్రుడి విగ్రహం వెనుకా ఓ కథ ప్రచారంలో ఉంది. దాని ప్రకారం... ఆలయ శిల్పులు ఓ రోజు ఆకలేసి భోజనశాలకు వచ్చారు. కానీ భోజనం సిద్ధమవడానికి సమయం పడుతుందని శిల్పుల తల్లి చెబుతుంది. సమయం వృధా చేయడం ఎందుకని ఎదురుగా ఉన్న బండరాయిని అప్పటికప్పుడు వాళ్ళు నాగేంద్రునిగా మార్చినట్లు అంత తక్కువ వ్యవధిలో విగ్రహాన్ని ఎలా చెక్కారన్న ఆశ్చర్యంతో పరుగున వచ్చిన శిల్పుల తల్లి దృష్టిపడి విగ్రహంలో పగుళ్లు ఏర్పడ్డాయని కథనం. పగిలిన విగ్రహానికి పూజలు చేయరు కాబట్టి అచ్యుతరాయలు నాగేంద్రుడి కింద ప్రస్తుతమున్న శివలింగాన్ని ప్రతిష్ఠింపజేశారు. ఆలయం రెండో ప్రాకారంలో అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపం దర్శనమిస్తుంది. ఇక్కడ దేవతలూ, దుష్టులూ, అష్టదిక్పాలకులు సాక్షిగా పరమేశ్వరుడు పార్వతిని కైలాసంలో వివాహం చేసుకున్నట్లుగా చక్కగా తీర్చిదిద్దారు.

ఇన్ని విశేషాలు నిండిన లేపాక్షి వైభవాన్ని అందరికీ తెలిపే ఉద్దేశంతో ప్రభుత్వం ఉత్సవాలను నిర్వహిస్తోంది. సినీనటులూ, సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనలు

## రాజాం పిఏసిఎస్‌లో అంతర్జాతీయ సహకార దినోత్సవం

తేది 2-8-2016న అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భముగా రాజాం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు రామదాసు సహకార శిక్షణా కేంద్రం అధ్యాపకులు శ్రీ జి.శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంఘం




అధ్యక్షులు శ్రీ వంగా గోవిందరావు మాట్లాడుతూ సంఘం వివిధ వ్యాపారాల ద్వారా లాభం అర్జించినదని, సిబ్బంది సహకార బ్యాంకు సహకారంతో సంస్థను ముందుకు తీసుకువెళతానని చెప్పినారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజాం డిసిసిబి బ్రాంచి మేనేజరు శ్రీ ఎ. నరసింహ రావు మాట్లాడుతూ బ్రాంచి పరిధిలో గల అన్ని సంఘంలకు వాణిజ్య ఋణములు మరియు ట్రాక్టర్లు ఋణ సహాయం అందిస్తున్నది కనుక అందరూ సద్వినియోగం చేయాలని కోరినారు. శ్రీ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ దినోత్సవము యొక్క భాద్యతలను గురించి తెలియజేసినారు. శ్రీ జి. చిన్నారావు డైరెక్టరు మాట్లాడుతూ ఈ సంఘం నూతన వ్యాపారముల కోసం ఎప్పటి కప్పుడు అందరి సలహాలు తీసుకుంటుందని చెప్పినారు. సంఘ కార్యదర్శి శ్రీ బి. సన్యాసి నాయుడు సంఘం యొక్క కార్యక్రమం గూర్చి తెలియజేసినారు. శ్రీ చింత శంకరరావు మాట్లాడుతూ ట్రాక్టర్ల ద్వారా సంఘ సభ్యులకు ఆర్థిక అవసరముల తీరుతున్నాయి అని, ఇంకా ట్రాక్టర్ల ఋణ సహాయం చేస్తే బాగుంటుంది అని చెప్పినారు. ఈ కార్యక్రమములో శ్రీ బలివాడ కైలాసరావు, ఎ. మార్కండేయులు మరియు సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘం

**తేజావత్ సోమ్లా**
**డి.ఆర్/లెక్చరర్, సి.టి.సి, విజయవాడ**

పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘం 14.01.1916న రిజిష్టరు అయ్యిది. 16.01.1916 పని ప్రారంభించబడి, 10 గ్రామాలు వ్యవహారిక విస్తీర్ణముగా కలిగియున్నది. 31.07.2015 నాటికి 6033 మంది సభ్యులను, రూ.95.87 లక్షల షేరుధనమును, రూ.1370.85 లక్షల డిపాజిట్లు సేకరించి, రూ.1475.79 లక్షలు సభ్యులకు వివిధ రుణాలను ఇవ్వడం జరిగినది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, ఏలూరు వారి ఆర్థిక సహాయంతో మరియు సొంత నిధులతో ఈ సంఘము వ్యాపారము చేయుచున్నది. 2014-15 సం॥ములో రూ.301.96 లక్షల ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాల వ్యాపారమును చేసినది. 2006 సం॥లో పరపతేతర వ్యాపారమును మరియు ఇతర కార్యకలాపాలు నిర్వహించినందుకు రాష్ట్రస్థాయిలో ఎన్‌సిడిసి వారి నుండి అవార్డు పొందినది. ఈ సంఘమునకు ఎయిర్ కండిషన్‌తో కూడిన మంచి డిపాజిటు కౌంటరును, సొంత ఆఫీసు భవనమును మరియు 4 గ్రామాలలో 1200 ఎమ్.టి సామర్థ్యం కలిగిన 5 గోడౌన్లు కలిగియున్నది. డిపార్టమెంటల్ స్టోర్సు వ్యాపారము కొరకు వేంద్ర గ్రామంలో ఒక నూతన భవన నిర్మాణము జరుగుచున్నది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నుండి రూ.457.89 లక్షల సికెసిసి రుణమును, రూ.48439/- ల ఐసిడిపి రుణమును, ఎరువుల వ్యాపారము నిమిత్తం ఎన్‌సిడిసి వారి నుండి రూ.6.72 లక్షల రుణమును పొందడం జరిగినది. సంఘం యొక్క సొంత నిధుల నుండి రైతులకు అదనపు సికెసిసి రుణము క్రింద రూ.45.70 లక్షలు, ఫిష్‌ఫీడ్ క్రింద రూ.98.18 లక్షలు, ఉద్యోగస్తులకు ఎమ్.టి లోను క్రింద రూ.103.03 లక్షలు, బంగారు నగల హామీపై రూ.453.49 లక్షల రుణాలను ఇవ్వడం జరిగినది. సంఘమునందు వాయిదా మీరిన బాకీలు లేవు. ఈ సంఘములో 2005 సం॥లో కంప్యూటరీకరణ జరిగినది. సంఘ వ్యవహార పరిధిలోని సభ్యులు, సభ్యేతరుల సౌకర్యార్థం 2 యూనిట్ల సేఫ్టీ లాకర్స్ సదుపాయం కూడా ఏర్పాటు చేయబడినది. 2014-15 సం॥లో సంఘం రూ.42.25 లక్షల లాభాన్ని ఆర్జించి, సభ్యులకు 16% డివిడెండు డిక్లేరు చేయడం జరిగినది. పాలకోడేరు సొసైటీ రూ.300.47 లక్షల నిధులను కలిగియున్నది. ఇతర కార్యకలాపాలలో భాగంగా పాలకోడేరు సొసైటీ తన వ్యవహార పరిధిలోని గ్రామ పంచాయితీలకు పనికిరాని చెత్తను తరలించడానికి అవసరమైన సైకిల్ రిక్షాలను విరాళంగా, పాలకోడేరు జూనియర్ సహకార కళాశాలకు బాత్‌రూమ్ నిర్మాణానికి రూ.60,000/-లను విరాళంగా, ఏలూరు కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ప్రభుత్వ విద్య మరియు వైద్య సహాయంగా రూ.30,000/-లను విరాళంగా ఇవ్వడం జరిగినది. వ్యవసాయశాఖ వారికి ఎలుకల నిర్మూలన కార్యక్రమం క్రింద ప్రతి సం॥ము 1050 కేజీల నూకలను మరియు 21 కేజీల నూనెలను సరఫరా చేయడం జరుగుతుంది. ఈ సంఘమునందు 9 మంది సిబ్బంది నాబార్డు వారి సూచనలకు లోబడి పనిచేయుచున్నారు. పాలకోడేరు విశాల సహకార సంఘ అధ్యక్షులుగా శ్రీకొత్తపల్లి కాశీ విశ్వనాధ రాజు గారు మరియు ముఖ్యకార్యనిర్వహణాధికారిగా శ్రీఅప్పల రాజు గారు వ్యవహరిస్తున్నారు.

## అనంతపురం సిటిసిలో అంతర్జాతీయ సహకార దినోత్సవం నిర్వహణ

రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం, అనంతపురం ఆవరణమునందు జాతీయ సహకార యూనియన్, న్యూఢిల్లీ, వారి సూచనల మేరకు 21వ అంతర్జాతీయ సహకార దినోత్సవ కార్యక్రమం 02-07.2016వ తేది (మొదటి శనివారం జూలై మాసము)న ఏడు రంగుల జాతీయ సహకార పతాకావిష్కరణతో ఎంతో ఘనంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమమునకు శ్రీయస్. సూర్యనారాయణ గారు, జిల్లా సహకార అధికారి ముఖ్య అతిథిగా విచ్చేశారు. విశిష్ఠ అతిథిగా డివిజినల్ సహకార అధికారిణి శ్రీమతి శైలకుమారిగారు విచ్చేయగా శ్రీయస్.యల్. రాజారెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ మరియు ప్రిన్సిపాల్, సహకారశిక్షణా కేంద్రంగారు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం శ్రీ పి. ఫణిరాజ్, సహకార విద్యాధికారి, అనంతపురం ప్రార్థన గీతంతో ప్రారంభమైనది

# యండగండి విశాల సహకార సంఘం లి., నెం.1735
## యండగండి, పశ్చిమ గోదావరి జిల్లా.

బి. కోటి రెడ్డి
రిటైర్డ్ ప్రిన్సిపాల్, సి.టి.సి, విజయవాడ

"వేయి మైళ్ళ ప్రయాణం కూడా ఒక్క అడుగుతో ప్రారంభ మవుతుంది".

కేవలం ఆరు గ్రామాలు, 497 మంది సభ్యులు, రూ.66,405/-ల వాటా మూలధనంతో 1955 సెప్టెంబరు 18న పశ్చిమ గోదావరి జిల్లా, అప్పటి ఆకివీడు పంచాయతీ సమితిలో భాగమైన యండగండి అనే కుగ్రామంలో ఒక చిన్న మొలకగా ప్రారంభమైన సంస్థ ప్రస్తుతం 6,610 మంది సభ్యులతో, 63.68లక్షల వాటా మూలధనంతో ఒక మహావృక్షమైంది. ఈ ప్రస్తానాన్ని ఒకసారి పరిశీలిద్దాము.

"స్వయం సమృద్ధి సాధించడం ఎంత అవసరమో పరస్పరం అధారపడగలిగే సామరస్యాన్ని సాధించడం కూడా అంతే అవసరం"

యండగండి, ఉణుదుర్రు, పాందువ్వకంద్రిక, కోరుకొల్లు, మైప, శీతాళంకొందేపాడు గ్రామాల ప్రజలకు, రైతులకు గత అర్ధ శతాబ్ధకాలంగా విశిష్టమైన సేవలు అందిస్తూ "సేవల్లో ఘనం, బ్యాంకింగ్‌లో ఉత్తమం" అనే సూక్తిని నిజం చేసింది యండగండి విశాల సహకార సంఘం.

మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం
మహాత్మనామ్
"గొప్పవారి మనస్సు, మాట, చేత ఒకే విధంగా
ఉంటాయి"

చిన్న చిన్న చినుకులు కలిసి మహా సముద్రము అవుతుందని ఆనాడు జోగిరాజు అనబడే పెన్మెత్స సుబ్బరాజు అనుకొని ఉండరు. ఆయన ఆలోచనల్లో పురుడు పోసుకొని చాలా సంవత్సరాలు ఆయన నాయకత్వంలో "ఇంతింతై వటుడింతై"... అన్నట్లుగా ఎదిగిన ఈ సంస్థలో ఆయన పాత్ర ఎనలేనిది.

"తోటి వారితో కలిసి నడుస్తూనే వారిని తన దారిలో నడిపించడమే నాయకత్వం". శ్రీ పెన్మత్స వెంకట లక్ష్మీతిమ్మరాజు గారు, శ్రీ చెరుకువాడ అప్పలరాజు గారు, శ్రీ పెన్మత్స గోపాలకృష్ణం రాజు గారు ఈ బ్యాంకుకు పాలకవర్గ అధ్యక్షులుగా పనిచేసి దీనిని అత్యున్నత స్థాయిలో నిలిపారు.

"క్రమశిక్షణ, అంకిత భావం, చురుకుదనం అనేవి విజయానికి సోపానాలు". ఈ సూక్తిని ఒంటబట్టించుకున్న ప్రస్తుత పాకలవర్గ అధ్యక్షులు శ్రీ పెన్మెత్స వెంకట లక్ష్మీ నరసింహ రాజు దీనిని శిఖరాగ్ర స్థాయికి తీసుకెళ్ళారు.

వీరి హయాంలో 1995-96 నాటికి రూ.237.43 లక్షలుగా వున్న ఈ సంస్థ డిపాజిట్స్ 2013-14 నాటికి రూ2021.65 లక్షలకు చేరుకుంది. సభ్యులకు ఇచ్చే అప్పులు 426.90 లక్షల నుంచి 1650.02 లక్షలకు పెరిగాయి. ప్రస్తుతం ఈ సంస్థ 18శాతం డివిడెండ్ పంపిణీ చేస్తూ ఆర్థిక పరిపుష్టి సాధించింది.

2008 సం॥లో దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఎన్‌సిడిసి వారి బెస్ట్ ఫర్‌పార్మెన్స్ అవార్డును, 2008సం.లో జిల్లా స్థాయిలో బెస్ట్ ఫర్‌పార్మెన్స్ అవార్డును, రెండవ సారి ఎన్‌సిడిసి వారి బెస్ట్ ఫర్‌పార్మెన్స్ అవార్డును సాధించి సహకార రంగానికే "మణిదీపం"గా నిలిచింది.

"విజయానికి కావలసింది 10% ప్రేరణ, 90% పరిశ్రమ"

వివిధ పాలకవర్గములు తమ తమ కాలాలలో అందించిన స్ఫూర్తితో ప్రస్తుతం 23 మంది సిబ్బంది, సంఘ అధ్యక్షులు శ్రీ పెన్మెత్స వెంకట లక్ష్మీ నరసింహరాజు, కార్యదర్శి శ్రీ చెరుకువాడ శ్రీ వెంకట సత్య శివరామకృష్ణ రవికుమార్ పర్యవేక్షణలో సభ్యులకు సేవలు అందిస్తూ అహర్నిశలు సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నారు.

**ఈ సంస్థ ప్రత్యేకతలు :**

1. రుణాలు ఎప్పటికప్పుడు నూరు శాతం వసూలు
2. లాకర్ సదుపాయం
3. ఆక్సీస్ బ్యాంకు వారి సహకారంతో అతి తక్కువ రుసుముతో డిడిలు జారీ.
4. రాష్ట్రంలోని సహకార సంస్థలలోనే మొట్టమొదటిగా 1993లో కంప్యూటర్ ఏర్పాటు.

5. బంగారు వస్తువులు, డిపాజిట్ల హామీపై అప్పులు, భూమిలేని వ్యవసాయ కూలీలకు జామీనుపై అప్పులు, వ్యవసాయ భూమి, చేపల చెరువులపై క్యాష్ క్రెడిట్.
6. సభ్యులకు ప్రతి సంవత్సరం 18 శాతం క్రమం తప్పని డివిడెండ్.
7. ఆడిట్ నందు ఎ గ్రేడు
8. ఆధునిక భవనములో సూపర్ బజార్, బట్టల దుకాణము నిర్వహణ
9. నిత్యావసర వస్తువులు, విత్తనములు సంస్థ పరిధిలోని గ్రామాలకు సంస్థ వాహనంపై తీసుకెళ్ళి ఇళ్ళ దగ్గర తక్కువ ధరకు అమ్మడం.
10. ఎరువులు, క్రిమసంహారక మందులు, పుస్తకములు, బట్టలు మార్కెట్ కన్నా తక్కువ ధరకు అమ్ముట.
11. పంటల బీమా పథకం ద్వారా మరియు ప్రభుత్వం వారు అందించిన వడ్డీ రాయితీలను సభ్యులకు చెల్లించడం.

**సంస్థ ఆర్థిక సౌష్ఠవం :**

| | | | |
|---|---|---|---|
| 1. | వాటా మూలధనం | రూ. | 88.71లక్షలు |
| 2. | డిపాజిట్లు | రూ. | 2021.65 లక్షలు |
| 3. | రిజర్వులు | రూ. | 1097.71లక్షలు |
| 4. | పెట్టుబడులు | రూ. | 1833.72లక్షలు |
| 5. | నికర లాభం | రూ. | 66.31లక్షలు |

6. అత్యంత అధునాతన భవనం.
7. యండగండిలో 500 మె.ట, ఉుదుర్రులో 100 మె.ట, కోరుకొల్లులో 100 మె.ట సామర్థ్యం గల గోదాములు.
8. సమావేశపు భవనము, అతిథి గృహం, స్ట్రాంగ్ రూమ్

**సాంఘిక సేవలు (సంస్థ సాముదాయక ప్రయోజన నిధి):**

1. స్థానిక గ్రంథాలయానికి 10వేలు విలువచేసే పుస్తకాలు అందించుట.
2. నిరంతరం విద్యా కేంద్రానికి 50వేలు విలువచేసే ఫర్నీచరు, పుస్తకాలు అందించుట.
3. లక్ష రూపాయల విరాళంతో యండగండిలో ప్రయాణీకులకు విశ్రాంతి భవన నిర్మాణం.
4. ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వారికి అవసరమైన కళ్ళజోళ్ళు, మందులు అందించుట.
5. పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నాలుగుగ్రామాల్లో నిరంతరం చెత్తతొలగింపుకు రిక్షాలు ఏర్పాటు చేయుట.
6. ప్రజలు సేద తీరుటకు బ్యాంకు పరిధిలోని గ్రామాలలో 75 సిమెంట్ బెంచీలు ఏర్పాటు.
7. సంఘ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలకు, ఉన్నత పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఫర్నీచర్, పుస్తకములు, ఆటవస్తువులు విరాళంగా ఇచ్చుట.

"నేటి తెలివైన నిర్ణయమే – రేపటి భవిష్యత్తుకు పునాది" సంస్థలో సభ్యులుగా చేరాలనే తెలివైన నిర్ణయం తీసుకొని మీ భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి.

## రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో "వన భారతి– జనహారతి" కార్యక్రమము

రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం, అనంతపురం నందు "వన బారతి– జనహారతి" హరిత నవ్యాంధ్రప్రదేశ్ పథకములో భాగంగా సహకార శిక్షణా కేంద్రం, అనంతపురం ప్రాంగమునందు మామిడి, సపోట, జామ, నేరేడు, సీతాఫలం, పనస, ముద్దమందారం, గన్నేరు, రోజా, మునగ, జువ్వి తదితరఫల, పుష్ప మరియు కూరగాయల మొక్కలను సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ యస్. యల్.రాజారెడ్డిగారి చొరవతో వారి ఆధ్వర్యమున మొక్కలు నాటే కార్యక్రమము తేది 16-06-2016వ రోజున ఘనంగా నిర్వహింపబడినది. ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి కార్యాలయ సిబ్బంది, డివిజినల్ సహకార అధికారిణి శ్రీమతి అరుణకుమారిగారు, జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యాలయ సిబ్బంది పై మొక్కలను అందచేశారు. సుమారు ఇరవై మొక్కలనునాటారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ రిజిస్ట్రార్ మరియు ప్రిన్సిపాల్, శ్రీయస్.యల్. రాజారెడ్డి, పి.నారాయణస్వామి డి.ఆర్/ ఫ్యాకల్టీ, కె.వెంకటరామి రెడ్డి అసిస్టెంట్ రిజిష్టార్/ ఫ్యాకల్టీ, శ్రీ బి. శ్రీనివాసులు లెక్చరర్, పి. ఫణిరాజ్ స్టాఫ్ అసిస్టెంట్/ సహకార విద్యాధికారి తరితరులు పాల్గొన్నారు.

# ఆకు కూరలతో రైతుకు లాభం- వినియోగదారులకు ఆరోగ్యం

బి. మోష
డిఆర్/ఫ్యాకల్టీ, ఆర్‌సిటిసి-రాజమండ్రి

మనకు రకరకాల ఆకు కూరలు సంవత్సరం పొడవునా దొరుకుతాయి. శరీరానికి కావలసిన కొన్ని కీలకమైన పోషక పదార్థాలు ఆకుకూరల నుంచి మాత్రమే లభిస్తాయి. అందులో ముఖ్యంగా రక్త పుష్టికి కావలసిన సున్నం (కాల్షియం) కండరాల అభివృద్ధి పెరుగుదలకు అవసరమైన భాస్వరం, పోటాషియం, జింకు, కంటి ఆరోగ్యం కోసం వింటమిన్ 'ఎ' చిగుళ్ళ రక్షణకు విటమిన్ 'సి' 'బి' విటమినులు (రైబోఫ్లేవిన్, ఫోలిక్ అమ్లం) పుష్కలంగా ఉన్నాయి. ప్రతిదినము ఆహారములో పురుషులకు 85 గ్రాముల నుండి 100 గ్రాముల వరకు, స్త్రీలకు 125 గ్రాములు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు 25 గ్రాము ఆకుకూరలు అదనంగా ఇవ్వడం వల్ల వారికి అవసరమైన ఎ,బి, విటమిన్లు, ఇనుము, కాల్షియం కూడా లభ్యమవుతాయి.



**ఔషధగుణాలు :** ఆకుకూరల్లోని పీచు పదార్థాలు, తేలికగా జీర్ణమయ్యేగుణం మలబద్ధకాన్ని అరికడతాయి. ఆకు కూరల్లోని పీచుపదార్థాలు, విటమిన్ 'సి' రక్తంలోని చక్కెరశాతాన్ని తగ్గించడమే కాక గుండె జబ్బుతో బాధపడే వారిలో రక్తంలోని 'కోలెస్ట్రాల్' శాతాన్ని తగ్గించడానికి తోడ్పడతాయి. ఆధిక శరీరం బరువున్న వారుకూడ నిస్సందేహంగా ఆకుకూరలను తీసుకోవచ్చు. ఇన్ని ఉపయోగాలున్న ఆకుకూరలను అందరూ తీసుకోవడం వల్ల ఆరోగ్యం పరిరక్షించ బడుతుందని గమనించాలి.

ఈ ఆకుకూరల్ని రైతులు అన్నికాలాల్లో పండించి ఆధికలాభాలు పొందవచ్చు మరియు వినియోగదారులకు ఆరోగ్యాన్ని అందించవచ్చు.

**తోటకూర:** తోటకూర తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదేమో! తోటకూర తినడం వల్ల కంటి జబ్బులు రావు. మలబద్ధకం ఉండదు. తోటకూర తరచుగా తినడం వల్ల శరీరానికి మంచి శక్తినిచ్చి, కాంతివంతంగా చేస్తుంది.

**పాలకూర:** పాలకూర కూడా అందరికి తెలిసిన ఆకుకూరే. తోట కూరకన్నా పాలకూరలో విటమిన్ 'ఎ'' ఎక్కువగా ఉంటుంది. పాలకూరను భుజించడం వల్ల కంటి వ్యాధులు తగ్గుతాయి. ఎముకలు, పటుత్వంగా ఉంటాయి. ఈ ఆకుకూరల వల్ల జీర్ణశక్తి బాగా పెరుగుతుంది. కీళ్ళనొప్పులు, నరాల బలహీనతను పోగొడుతుంది.

**బచ్చలి కూర:** విటమిన్ 'ఎ' ఎక్కువగా ఉన్న ఆకుకూరల్లో బచ్చలి కూరకూడ ఒకటి. గర్భవతులకు ముఖ్యంగా కావలసిన ఇనుము, పోలిక్‌యాసిడ్ బచ్చలి కూరలో పుష్కలంగా ఉంటుంది. బచ్చలి కూరను మన ఆహారంలో చేర్చినప్పుడు కంటి జబ్బులు తగ్గడమే కాక, జీర్ణకోశవ్యాధులు, రక్తహీనత దరిచేరవు. మూత్రపిండ వ్యాధులను, మూత్రంలో రాళ్ళున్న వారికి బచ్చలి, ఉలవలతో చేసిన పులుసులో కొంచెం నిమ్మరసం కలిపి తీసుకోవడం చాలా మంచిది. ఇది పంటి చిగుళ్ళ నొప్పిని పోగొట్టి అవి గట్టి పడేలా చేస్తుంది. ఈ ఆకుకూరలను తినడం వల్ల చిగుళ్ళనుండి రక్తం స్రవించడం ఆవుతుంది. లివర్‌ను కాపాడుతూ వ్యాధులు రాకుండా చూస్తుంది. దీని రసం పైపూతగా వాడితే శరీరం పేలకుండా ఉంటుంది.

**గోంగూర:** స్త్రీలలో సాధారణంగా రక్తహీనత కనిపిస్తూ ఉంటుంది. దీనికి కారణం వారి శరీరంలో ఇనుము శాతం ఉండాల్సిన దానికన్నా తక్కువ ఉండటమే. రక్తహీనత నివారణకు ఐరన్ టానిక్‌లకు బదులుగా గోంగూరను ఉపయోగించిన మంచి ఫలితం ఉంటుంది. శరీరంలో కాల్షియం లోపంవల్ల దంతాలు, ఎముకలలో పటుత్వం తక్కువగా ఉంటుంది. గోంగూరను విరివిగా ఉపయోగించడం వల్ల రక్తహీనత రాకుండా ఉండటమే గాక ఎముకలు, దంతాలకు సంబంధించిన జబ్బులను చాలా వరకు నివారించవచ్చు.

**మెంతి కూర:** ఈ కూరలో ఇనుము, సున్నంతో పాటు విటమిన్లు అధిక పాళ్ళలో ఉన్నాయి. ఎండబెట్టిన లేత మెంతి ఆకులలో మాంసం కృతులు 18-40 శాతం ఉంటాయి. మెంతి కూర రక్తవృద్ధికి, ఆహారం సులభంగా జీర్ణమవడానికి ఉపయోగపడుతుంది. మధు మేహ వ్యాధిగ్రస్తులకు మెంతి కూర చాలా మంచిది. తాజా మెంతికూరలో 'ట్రిగొాధిన్' అనే పదార్థముంటుంది. దీని ప్రభావము వల్ల (మెంతికూర) కాలేయం, ఊపిరితిత్తులు, గుండె, మెదడుకి సంబంధించిన అనేక రుగ్మతలకు ఔషధంగా పని చేస్తుంది. మూత్ర కోశ వ్యాధులను, కడుపులోని వాయువులు, మూల వ్యాధులు, అజీర్తి, కడుపు నొప్పినయవుతాయి.

**చుక్క కూర:** ఈ ఆకుకూరల్లో కూడా మాంస కృత్తులు, ఖనిజలవణాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. చుక్క కూరను వాడం వల్ల తిన్న ఆహారం త్వరగా తేలికగా జీర్ణమవుతుంది.

**పొన్నగంటి కూర:** పొన్నగంటి కూర గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా దొరుకుతుంది. అన్ని ఆకు కూరల్లో ఉన్న విటమిన్ 'ఎ'' పొన్నగంటికూరలో అధికంగా ఉంది. రోగనిరోధక శక్తి కూడ పెరుగుతుంది.

**క్యారెట్ ఆకులు:** ఈ ఆకుకూరను వాడితే కంటి జబ్బులు దరి చేరవు. రక్తహీనత దరిచేరకుండా చేస్తుంది. సున్నం ఎక్కువగా ఉన్నందు వల్ల ఎముకలు, దంతాలు గట్టిగా ఉంటాయి.

**కరివే పాకు:** కరివేపాకు జీర్ణక్రియను పెంచుతుంది. వాతాన్ని హరించి ఆకలిని వృద్ధిచేస్తుంది. మధుమేహ వ్యాధితో బాధపడే వారికి ఇది బాగా మేలుచేస్తుంది.

**పుదీన:** పుదీనా భుజించడం వల్ల మెదడుకి చురుకుదనం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుతుంది. పుదీనాలో ఉన్న 'సాపోనవిన్లు' యాంటి సెప్టిక్‌గాను రక్తప్రసరణ ఔషధాలలో ఉపయోగిస్తారు. పుదీనలోని మింథాల్ తలనొప్పి, గొంతు నొప్పిని నివారిస్తుంది. పుదీనా కలిపిన నీటితో స్నానం చేస్తే రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. నరాలకు బలం చేకూరుతుంది. పరగడుపున పుదీనా ఆకులు నమిలితే గ్యాస్ సమస్యలు సమర్ధంగా నివారించవచ్చు.

**కొత్తిమీర:** కొత్తిమీర విరివిగా వాడటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కొత్తిమీర వాడడం వల్ల ప్రసవించిన స్త్రీలలో గర్భకోశానికి ఎంతో మేలు జరుగు తుంది. కడుపు నొప్పి, అజీర్తి తొలగి పోతాయి. మంచి ఆకలిని, నిద్రని కలిగిస్తుంది.

ఆకుకూరలు వండేటప్పుడు పోషకాలు నష్టపోకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తరుగుటకు ముందే ఎక్కువ నీళ్లలో లేదా ఉప్పునీటిలో కడగాలి. దీనివలన ఆకుకూరల్లోని క్రిములు, గుడ్లు, పురుగు మందుల అవశేషాలు నశించి ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి.

# ప్రకాశం జిల్లాలో ప్రజా బ్యాంకుగా వర్ధిల్లుతున్న కరవది పిఏసియస్



కె. వెంకట రామి రెడ్డి
డి.ఆర్/లెక్చరర్, సి.టి.సి, కడప

కరవది ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము లి., కరవది (వి), ఒంగోలు(మం), ప్రకాశం(జిల్లా)ను 15.11.1977లో స్థాపించబడి, సహకార సంఘాల చట్టం 1964 ప్రకారము జె.623 నెం.గా రిజిష్టరు చేయబడి 2.8.1978న పని ప్రారంభించబడినది. ఈ సంఘమునకు పోలవరపు వెంకట రమణయ్యగారు వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరించినారు. ప్రస్తుతము పి. వెంకట రాయమ్మగారు సంఘ అధ్యక్షులుగా 2013లో ఎన్నికకాబడి కొనసాగుచున్నారు. అదే విధముగా ప్రస్తుతము శ్రీ బి. రామాంజనేయులు సంఘ సిఇఓగా ఉండి సంఘ సభ్యులందరికీ అందుబాటులో ఉంటూ సంఘ పురోగాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. ప్రస్తుత పాలకవర్గము వారు సంఘ అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధికి పాటుపడుచూ ప్రకాశం జిల్లాలోనే ఒక ఆదర్శ సంఘముగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేయుచున్నారు.

**సంఘము యొక్క పరిధి :**

కరవది సంఘము యొక్క పరిధి 13 గ్రామాలకు విస్తరించి, సంఘ సభ్యుల అవసరాలను తీర్చుచున్నది.

**సంఘ కార్యకలాపములు :**

సంఘము సభ్యులకు వ్యవసాయ రుణములను 3%వడ్డీతో అందించుటతోపాటు, నాణ్యమైన ఎరువులను సకాలములో అందించుచూ రైతుల మన్ననలు పొందినది. అదే విధముగా వ్యక్తిగత రుణములు, బంగారు అభరణములపై రుణములు, డిపాజిట్లపై రుణములను ఇచ్చుటయేకాక సంఘములో 410 మంది సేవింగ్స్ఖాతాలు తెరచి రోజువారీ కార్యకలాపాలు నిర్వహించుచున్నది. సంఘములో లాకర్ల సౌకర్యము కూడా కల్పించినారు.

**సంఘము యొక్క షేరుధనము మరియు రిజర్వులు :**

కరవది సంఘములో మొత్తము 8,094 మంది సభ్యులలో 550 మంది క్రియాశీలక సభ్యులుగా సంఘ వ్యాపార కార్యకలాపాలలో పాల్గొనుచున్నారు.

1. సంఘ సభ్యుల షేరుధనము రూ.44,15,577లుగా ఉన్నది.
2. సంఘములో రూ.42,87,723లు రిజర్వుఫండ్గా ఉన్నది.
3. సంఘములో రూ.7,48,988లు బిల్డింగ్ ఫండ్గా ఉన్నది.
4. సంఘములో రూ.33,17,266.35లు యుడిపిగా ఉన్నది.
5. సంఘములో రూ.6,58,078లు సిజిఎఫ్గా ఉన్నది.

**బ్యాంకింగ్ కౌంటర్ మరియు డిపాజిట్లు :**

సంఘములోని440 మందికి యస్.బి అకౌంట్ ఖాతాలు తెరిచి రోజువారీ బ్యాంకు కార్యకలాపాలు నిర్వహించుచున్నది.

1. సంఘములో సేవింగ్స్ డిపాజిట్లు రూ.26,30,400లు ఉన్నవి.
2. సంఘములో హేమ మాలిని డిపాజిట్లు రూ.4,03,93,581లు ఉన్నవి.
3. సంఘములో ఫిక్సడ్ డిపాజిట్లు రూ.30,50,000లుగా ఉన్నవి.
4. సంఘములో పొదుపు డిపాజిట్లు రూ.2,35,257లుగా ఉన్నవి.
5. సంఘములో కామధేనువు డిపాజిట్లు రూ. 10,50,000లు ఉన్నవి.

పై డిపాజిట్లను పరిశీలించగా సంఘము యొక్క మరియు సంఘ సభ్యుల యొక్క ఆర్థిక పరిపుష్టి అవగతమవుతున్నది.

**సంఘము అప్పులు :**

1. సంఘము యస్ఎట అప్పులు రూ.2,47,97,188లు ఉన్నవి
2. సంఘము యస్ఓడి అప్పులు రూ.26,34,592లు ఉన్నవి.

**సంఘము యొక్క స్థిర ఆస్తులు :**

సంఘము 31.3.2015 నాటికి రూ.29,17,642లు స్థిర ఆస్తులను కలిగివుంది.

**సంఘము యొక్క లాభములు :** సంఘము 2013-14కు

రూ. 10,33,751లు మరియు 2014-15కు రూ. 34,26,565లు నికర లాభాన్ని అర్జించి 'ఎ'గ్రేడ్ సాధించినది.

**సంఘము యొక్క రుణములు (సభ్యులకు) :** సంఘము తన సభ్యులకు వివిధ రకాలుగా తక్కువ వడ్డీతో రుణ సదుపాయాలు కల్పించుచూ 31.3.2015 నాటికి ఈ విధముగా ఉన్నది.

1. సంఘము యస్ఎఓ లోన్సు రూ. 2,77,89,221లు
2. సంఘము దీర్ఘకాలిక లోన్సు రూ. 14,93,899లు
3. డిపాజిట్లపై రుణములు రూ. 33,60,158లు
4. బంగారు ఆభరణములపై లోన్సు రూ. 50,13,101లు
5. సంఘ నిధుల నుండి రుణములు రూ. 30,00,000

సంఘము రుణ వసూలులో కూడా 100% సాధించినది.

**సంఘము యొక్క వ్యాపార లావాదేవీలు :**

సంఘము 31.3.2015 నాటికి ఎరువుల అమ్మకం ద్వారా రూ. 80,72,322ల వ్యాపారాన్ని నిర్వహించి రూ. 1,63,664-57ల వ్యాపార లాభాన్ని ఆర్జించినది.

**సంఘము యొక్క వ్యాపార అభివృద్ధి ప్రణాళికలు :**

సంఘము భవిష్యత్‌నందు సంఘ వ్యాపార అభివృద్ధికి మరియు సభ్యుల ప్రయోజనాలను కాపాడుటకు ఈ క్రింది తెలిపిన కార్యాచరణను రూపొందించుకొనుచున్నది.

1. సభ్యుల యొక్క వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుట
2. సంఘములో ధాన్య సేకరణ చేసి రైతులకు సకాలంలో మార్కెటింగ్ కల్పించుట.
3. సంఘ పరిధిలో గోడౌన్స్ నిర్మించి రైతులకు నిల్వ సౌకర్యం కల్పించుట.
4. సంఘములోని ప్రతి ఒక్క సభ్యుడిని భాగస్వామ్యం చేసి సంఘ అభివృద్ధికి దోహదపడుట.
5. సంఘ సభ్యులకు నమ్మకమైన పురుగు మందులను సరఫరా చేయుట.
6. రైతులకు ఆధునిక, సాంకేతిక విజ్ఞానమును అందించుట.
7. సంఘ సభ్యులకు, సిబ్బందికి వ్యవసాయ, సహకారశాఖల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి వారి యొక్క పరిజ్ఞానాన్ని పెంచుట.

సంఘము నిరంతరము లాభాలబాటలో పయనిస్తూ ఆడిట్‌లో 'ఎ' గ్రేడ్ సాధించినది. ప్రకాశం జిల్లాలోనే ఒక ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో సంఘము యొక్క అధ్యక్షులు, పాలకవర్గము మరియు సిబ్బంది, సహకారశాఖ మరియు డిసిసి బ్యాంకు వారి సహాయ సహకారాలతో అభివృద్ధిబాటలో పయనింప చేయాలనే కృతనిశ్చయంతో పనిచేయుచున్నారు.

## వైయస్సార్ కడప జిల్లా నందు ఘనంగా జరిగిన జాతీయ చేనేత దినోత్సవం

తేది 7-8-2016న కడప జిల్లా నందు జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కే.వీ. సత్యనారాయణగారు ప్రారంభించిన ర్యాలీతో మొదలైంది. ఈ ర్యాలీ కడప పట్టణంలోని కోటిరెడ్డి సర్కిల్ నుండి నేక్ నాం ఖాన్ కళాక్షేత్రం వరకు సాగింది.

చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా నేక్ నామ్ ఖాన్ కళా క్షేత్రంలో సమావేశం నిర్వహింపబడింది. 2008 నుండి ఆగస్ట్ 7వ తేదీన చేనేత దినోత్సవం జరుపుకొంటున్నాం. చేనేతకారుల నిరుపమానమైన సృజనకు తార్కాణాలుగా విలసిల్లుతున్న చేనేత వస్త్రాలకు, చేనేత అన్నలకు, మనం ఇవ్వాల్సిన ప్రాధాన్యతను, ప్రచారాన్ని చేనేత దినోత్సవం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించటం జరుగుతోంది.

వైయస్సార్ కడప జిల్లాలో 32,452 మంది చేనేత కార్మికులున్నారు. జిల్లాలో 190 చేనేత సహకార సంఘాలున్నాయి. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైలవరం మండలాలు పట్టు చీరలు, డూపియాన్ సిల్క్, లివరీ, జరీ చీరలు, ఖాజీపేట, మైదుకూరు మండలాలు పాలిస్టర్, మాధవరం, బద్వేల్, రాజంపేట మండలాలు పట్టు చీరలు, జరీ అంచు నూలు చీరలకు ముఖ్యమైన కేంద్రాలు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ 182 మంది చేనేత కార్మికులకు ఏపిజిబికి సంబంధించి రూ. 1.05 కోట్ల రుణాలను అందజేశారు. తేది. 31-7-2016న సహకార శిక్షణా కేంద్రం కడప నందు నిర్వహింపబడిన వ్యాసరచన పోటీలలో విజేతలయిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పీడి అనిల్ కుమార్ రెడ్డి, చేనేత జౌళి శాఖ సంచాలకులు జయరామయ్య, సి టి సి ప్రిన్సిపాల్ రామమూర్తిరెడ్డి గారు, రాజంపేట డియల్సీఓ బి. గురప్ప గారు, సహకార విద్యాధికారి ఆర్. చంద్రమౌని, ఆప్కో సిబ్బంది, బ్యాంకు అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# భారతదేశ పరిపూర్ణ అభివృద్ధిలో వ్యవసాయరంగం పాత్ర

శ్యామ్‌సన్ చిట్టూరి,
డి.ఆర్/లెక్చరర్, సి.టి.సి, విజయవాడ.

భారతదేశం పూర్తిగా వ్యవసాయ ఆధారిత దేశం. వ్యవసాయం కేంద్రముగా లేని ఏ అభివృద్ధి ప్రణాళికలయినా విజయవంతంకావడం చాలా కష్టం. ఆహార వినియోగ దేశాలలో మనదేశం అతిపెద్దదేశం కావడం వల్ల మన ఆహార భద్రత కోసం వ్యవసాయ రంగాన్ని ఉజ్వలంగా సజీవంగా ఉంచుకోవడం అవశ్యం. అంతేగాక దేశంలో సగానికి పైగా జనాభా యొక్క సాంఘీక, ఆర్థిక, సామాజిక మనుగడ వ్యవసాయంతో ముడిపడి ఉన్నదన్నది సత్యం.

వ్యవసాయమే జీవనోపాధికి ఏకైకమార్గం కావడం వల్ల మౌళికంగా అవసరమైన నీటి పారుదల, పంటనిల్వ, విక్రయ సౌకర్యాలు, పరిశోధనా కేంద్రాలు, రుణపరపతి సమ్మిళిత ఆర్థిక వృద్ధిలో పెంచడం మొ॥ కారణాల వల్ల వ్యవసాయ రంగం బలహీనపడింది. అంతిమంగా ఇది గ్రామీణ, పట్టణాల మధ్య అగాథం పెరగడానికి దారితీసింది. 1960 ప్రాంతంలో కరువు ఏర్పడే పరిస్థితులలో అప్పటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జాతిని హరిత విప్లవంవైపు విజయవంతంగా నడిపించారు. ఈ విప్లవం నుంచి భారత దేశం ప్రధాన పంటల ఉత్పత్తిలో పరుగులు తీసి అనేక ఆహార ధాన్యాల సాగులో స్వయం సమృద్ధి సాధించింది.

భారత ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యల వల్ల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, పంటలకు బీమా కల్పించడం మొదలగు చర్యలవల్ల భారత వ్యవసాయ రంగం మూలాలు బలోపేతమై అన్నదాతకు అపార ప్రయోజనం కలుగుతుంది. దేశంలో ఇటీవల ప్రవేశపెట్టిన భూసార పరీక్షలు వ్యవసాయరంగ సుస్థిర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. ఈ పథకం కింద రైతుల పొలాల నుండి మట్టిని సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షిస్తారు. తర్వాత ఆస్పత్రులలో ఇచ్చే ఆరోగ్య కార్డుల తరహాలో భూసార కార్డులు ఇస్తారు. దీనిద్వారా రైతులు తమ పొలం ఏ పంటకు అనువుగా ఉంటుంది, ఎంత ఎరువు వాడాలి అనే విషయం స్పష్టమౌతుంది. దీనివల్ల సాగు వ్యయం తగ్గడమే కాకుండా భూసార పరిరక్షణ సాధ్యమౌతుంది. అలాగే తన భూమి ఏ పంటకు అనువైందో కూడా రైతులకు తెలుస్తుంది.

ప్రతి కమతానికీ నీరందించడం ద్వారా సాగు భూమి విస్తీర్ణం పెంచడం, సాగునీటి వృధాను అరికట్టి జలవినియోగం మెరుగుపరచడం ద్వారా ఖచ్చితంగా పంటకు నీరందేలా చేయడం ద్వారా వ్యవసాయ అభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యపడుతుంది. ధరల స్థిరీకరణ ద్వారా దళారులను తగ్గించి రైతుల నుండి వాణిజ్య పంటలను సేకరించి హేతుబద్ధమైన ధరలను ప్రభుత్వం ప్రజలకు అందిస్తుంది. దీని కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 50 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసింది.

రైతులకు రుణ సదుపాయం అందించడంలో కూడా దేశం అభివృద్ధి పథంలో ఉందని చెప్పవచ్చు. వడ్డీ వ్యాపారుల వలలో పడకుండా ప్రభుత్వం అనేక చర్యలు గైకొనాలి. రైతుల కోసం దూరదర్శన్ చానల్ ద్వారా వాతావరణ పరిస్థితులు, సరికొత్త మార్గాలు మొ॥ వాటిని తెలియచేయడం కోసం ఈ చానల్ చాలా ఉపయోగపడుతుంది. పంటబీమాతో సహా రైతు తన పొలంలో పెట్టే పెట్టుబడి మొత్తానికి రక్షణ కల్పించే విధంగా బీమా రూపొందించారు.

దేశంలో గిడ్డంగులు నిర్మించడం ద్వారా వృధా అవుతున్న గోధుమలు, వరి, పండ్లు, కూరగాయలు మొదలగు ఉత్పత్తులు నిల్వఉంచి గిట్టుబాటు ధరకు అమ్ముకొనే ఏర్పాటు చేయడం వల్ల వృధాను నిరోధించడం జరిగినది.

పేదరికాన్ని నిర్మూలించడం, ప్రాంతీయ అసమానతలను రూపుమాపి మానవ వనరుల అభివృద్ధిని బలోపేతం చేయడం, వ్యవసాయ సేవారంగాల అభివృద్ధి ద్వారా ఆర్థిక అసమానతలను తొలగించి మెరుగైన ఆరోగ్యం, విజ్ఞానం, నైపుణ్యాల ద్వారా మానవుని శక్తి సామర్థ్యాలను పెంచడం, ఆయు:ప్రమాణం పెంచడం, వ్యవసాయ రైతులకేగాక రైతు కూలీలకు కూడా అక్షరాస్యత పెంచడం, విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం ద్వారా భారతదేశం వ్యవసాయం ద్వారా చాలా అభివృద్ధి పొందుతుంది.

| LIST OF DISTRICT COOPERATIVE OFFICERS - CONTACT NOS. | | | |
|---|---|---|---|
| "Sl No" | District | Name of the Officer | Contact No. |
| 1 | Srikakulam | Sri Dr. B. Srihari Rao, SCDR | 9100109156 |
| 2 | Visakhaptanam | Sri V. Gouri Shankar, JR | 9100109164 |
| 3 | Vizianagaram | Sri S. Venkata Rao, SCDR | 9100109160 |
| 4 | East Godavari | Smt. T. Praveena, JR | 9100109168 |
| 5 | West Godavari | Sri K. Luther , SCDR | 9100109174 |
| 6 | Krishna | Sri N.V.R. Ananda Babu, J.R | 9100109179 |
| 7 | Guntur | Sri D. Pandu Ranga Rao, SCDR | 9100109185 |
| 8 | Nellore | Sri D. Rajeswara Rao, DR | 9100109190 |
| 9 | Prakasam | Sri SCDR | 9100109196 |
| 10 | Kadapa | Sri S. Subba Rao, SCDR FAC | 9100109201 |
| 11 | Kurnool | Sri S. Subba Rao, SCDR | 9100109206 |
| 12 | Ananthapur | Sri S. Suryanarayana, DR | 9100109211 |
| 13 | Chittoor | Sri Ravichandra, DR | 9100109216 |

# అనంతపురం సిటిసిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం, అనంతపురం నందు 15-05-2016 తేది రోజున వేసవి సెలవుల సందర్భముగా హైస్కూల్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు “కంప్యూటర్ పరిజ్ఞానము”పై ఒక్కరోజు ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమము నిర్వహింపబడినది. ఈ శిక్షణా కార్యక్రమము సి. ఫణిరఘుసాయినాథరావు, మేనేజర్, సాఫ్ట్-టెక్ కంప్యూటర్, అనంతపురం గారి ఆధ్వర్యములో వారి అధ్యాపక బృందం సహకారముతో ఆధునిక సాంకేతిక బోధనా విధానముతో జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమములో ఎమ్.ఎస్.ఆఫీసు బేసిక్స్, పవర్ పాయింట్, ఇంటర్‌నెట్ ప్రాథమిక భావనలు, మరియు టాలీ అకౌంటింగ్ ప్యాకేజిపై అవగాహన తదితర కంప్యూటర్ పరిజ్ఞాన అంశాలను భోదించారు. ఈ కార్యక్రమం ఉదయం 9.00 గంటల నుండి 1.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలవరకు నిర్వహింపబడినది. ఈ కార్యక్రమమునకు ఎనభై (80) విద్యార్థిని, విద్యార్థులు హాజరైనారు. పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు శిక్షణపట్ల, పాఠ్యాంశములపై సందేహములను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కంప్యూటర్ పరిజ్ఞానం అవగాహన శిక్షణా కార్యక్రమమునకు సహకార శిక్షణా కేంద్రం, ప్రిన్సిపాల్ శ్రీ యన్.యల్. రాజారెడ్డిగారు శిక్షణా సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమములో పి. నారాయణస్వామి, కె. వెంకట్రామిరెడ్డి, బి. శ్రీనివాసులు పాల్గొన్నారు. శిక్షణ ఏర్పాట్ల పట్ల, అవగాహన శిక్షణా అంశముల పట్ల సంతృప్తిని తెలియ చేశారు. ఈ విధమైన కార్యక్రమము ఏర్పాటు చేసినందులకు హాజరైన విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులు రాష్ట్ర సహకార యూనియన్ వారికి, రాయలసీమ సహకార శిక్షణా కేంద్రంవారికి కృతజ్ఞతలను తెలియచేశారు. ఈ కార్యక్రమం వి.ఫణిరాజ్ వందన సమర్పణతో విజయవంతంగా ముగిసినది.

## List of Officers & Contact Nos of A.P. State Coop. Union Ltd.,

| S.No. | Name of the Officer | District | Mobile No. |
|---|---|---|---|
| | **CTC, Rajahmundry** | | |
| 1 | V. Srinivasu, Principal | Srikakulam | 9247883491 |
| 2 | R. Srinivasa Rao, Lect. | Vizianagaram | 9490110443 |
| 3 | M. Ram Mohan, Lect. | Vishakhapatam | 9010138494 |
| 4 | G. Srinivasa Rao, Lect. | East Godavari | 9440002147 |
| 5 | M.Mosha, DR, Lect. | | 9247522761 |
| | **CTC, Vijayawada** | | |
| 1 | T. Somla, DR, Principal | | 9440738527 |
| 2 | G.V.Reddaiah, Lect. | Krishna | 9440351276 |
| 3 | N.S.N. Reddy, AR, Lect. | West Godavari | 9440221041 |
| 4 | D. Srinivasa Rao, DR, Lect. | Guntur | 7396981008 |
| 5 | D.Vijayalakshmi, DR, Lect. | | 9849526008 |
| 6 | Ch. Samson DR, Lect. | | 7801099945 |
| | **CTC, Kadapa** | | |
| 1 | K. Rama Murthy Reddy, Principal | Prakasham | 9491937195 |
| 2 | K.V.Rama Rao,DR, Lect. | Nellore | 7799581999 |
| 3 | P.Anji Reddy, DR, Lect. | Kadapa | 9494616519 |
| 4 | Y.Yadhubhushan Reddy, DR, Lect. | | 9440773737 |
| | **CTC, Ananthapur** | | |
| 1 | S.L. Raja Reddy, Prl. CTC | Kurnool | 9573126686 |
| 2 | P. Narayana Swamy, DR, Lect. | Ananthapur | 9440982565 |
| 3 | K.V. Rami Reddy, AR, Lect. | Chittor | 8297847017 |
| 4 | B. Srinivasulu, Lect. | | 9490540224 |
| | **E.O.s & C.E.O.s** | | |
| 1 | M. Ramesh Babu CEO | Srikakulam | 9441868630 |
| 2 | A.Venkateshwar Rao CEO | East-Godavari | 9949922395 |
| 3 | K. Sreenivasa Rao EO | Vizianagaram | 7396166931 |
| 4 | G. Someswar Rao CEO | Visakapatnam | 9866632212 |
| 5 | D.Ch.Y. Ratnam CEO | West- Godavari | 9866123105 |
| 6 | K.B. Ranga Raju EO | Krishna | 9490879575 |
| 7 | N. Vedantham Reddy CEO | Guntur | 9440374578 |
| 8 | B.V. Subrahmanyam | Ongole | 9951534848 |
| 9 | G.Srinivasulu CEO | Nellore | 7842007091 |
| 10 | R.Chandra Muni CEO ,AR/Asst | Kadapa | 9963876736 |
| 11 | N. Narasimha Reddy EO | Kurnool | 9490403554 |
| 12 | K. Sudhakar CEO | Chittoor | 9490807126 |

# OBJECTIVES

*The objectives of the Union are,*

- i) to develop, strengthen and safeguard the cooperative movement; to organize and promote cooperation in its various phases; give suggestions to the Government in matters of cooperative policy;
- ii) to impart education and training to members and office bearers of cooperative societies and employees of Cooperative Department in the Principles and Practices of Cooperation through its Training Centres, Cooperative Educational Officers, Correspondence and media.
- iii) to coordinate Activities of the Union with (a) such cooperative organizations in or outside India whose aims are similar and (b) such departments of any state or Central Government whose objects are wholly or partly in common with those of the Union;
- iv) to establish Cooperative Training Centres and to create and maintain necessary academic and residential infrastructure like class rooms, meeting halls, hostels etc. for the purpose of cooperative education and training.
- v) to take measures for the spread and popularization of cooperative principles and practices and to serve as a recognized exponent of cooperation opinion on various subjects effective to the cooperative movement in the state.
- vi) to set up library, undertake publication of cooperative journals and literature on cooperation or rural development and allied subjects and arrange for production of audio-visual aids including films, film-strips on cooperation and allied subjects and to maintain or cause to be maintained cooperative publicity vans, organization of conferences, dramas, exhibitions and debating and essay competitions and organizing study tours;
- vii) to impart training in cooperation, to conduct training classes, in schools and colleges and prescribe courses for them, conduct examinations and award certificates or diplomas;
- viii) to promote the study of problems connected with cooperation and research in the same;
- ix) to endeavour to bring about moral material and social improvement in the condition of members of cooperative societies;
- x) to purchase and own or take on lease buildings;
- xi) to raise funds to carry out the above objectives;
- xii) to undertake such functions or discharge such duties as the Andhra State Govt. or the Registrar or the National Coop. Union of India might vest in the Union;
- xiii) to facilitate the promotion of the cooperative institutions and assist the member societies in resolving their problems and difficulties and formulation of programmes and their implementation and preserve and safe guard the democratic charActer of the cooperative movement in the state.
- xiv) to conduct Diploma in Cooperative Management and Computer Applications (DCM&CA) to fresher«s and employees of the societies and cooperative department.
- xv) to confer honours on the eminent Co-operators and Cooperative societies.
- xvi) to establish and maintain Resource Centres, Knowledge Hubs, common facility centres, call centres, computer data centres & to develop computerised applications and maintain them for the members.
- xvii) generally to do all such other Acts as are incidental or conducive to the attainment of any or all of the objectives aforesaid

# పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘము



సంఘ శత వసంతాల కార్యక్రమాన్ని
ప్రారంభిస్తున్న సహకార
శాఖామాత్యులు
శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి గారు.
కార్యక్రమంలో రాజ్యసభ సభ్యురాలు
శ్రీమతి తోట సీతారామలక్ష్మి,
స్థానిక శాసనసభ్యుడు శ్రీ వేటుకూరి
శివరామరాజు, ఎం.ఎల్.సి శ్రీ
అంగర రామ్మోహనరావు గార్లు






Printed, Published, Owned by : ANDHRA PRADESH STATE COOPERATIVE UNION LTD.,
Beside Sundaraiah Vignana Kendram, A.P. Housefed Building, 2nd Floor, Baghlingampally, Hyderabad. Phone : 040-27674148